Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU




అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 326 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 13 - 8 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# లిథియం, గాలియం నిక్షేపాల అన్వేషణపై ఎన్జీఆర్ఐతో రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ

## - ఐఐటీ (ఐఎస్ఎం) ధన్‌బాద్‌తో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఒప్పందం



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో కీలక ఖనిజాల అన్వేషణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. కడప బేసిన్ పరిధిలోని వేంపల్లె పరిసరాల్లో లిథియం, గాలియం ఖనిజాల నిక్షేపాలపై విస్తృత స్థాయి అన్వేషణకు చర్యలు చేపడుతోంది. ఈ మేరకు సీఎస్ఐఆర్–నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్జీఆర్ఐ), రాష్ట్ర గనులు–భూగర్భశాస్త్ర శాఖల మధ్య ఎంఓయూ కుదిరింది. బుధవారం సీఎం చంద్రబాబు సమక్షంలో ఎన్జీఆర్ఐ–రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నాయి. తుమ్మలపల్లె, పరిసర ప్రాంతాల్లో ఎన్జీఆర్ఐ నిర్వహించిన ప్రాథమిక పరిశోధనల్లో లిథియం, గాలియం ఖనిజాల ఆనవాళ్లు గుర్తించారు. లిథియం గరిష్ఠంగా 1,000 పీపీఎం, గాలియం 250 పీపీఎం వరకు ఉన్నట్లు అంచనా వేశారు. దీనిపై మరింత అధ్యయనం చేసేందుకు ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ నుంచి 100 శాతం నిధులతో... రూ.140 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. మరో వైపు ఏపీలోని గనుల రంగంలో పరిశోధన, టెక్నాలజీ, స్కిల్ డెవలప్మెంట్ వంటి అంశాలకు సంబంధించి ఐఐటీ(ఐఎస్ఎం) ధన్‌బాద్–టెక్స్‌మిన్, గనుల శాఖ మధ్య సీఎం సమక్షంలో మరో ఎంఓయూ కుదిరింది. దీని ద్వారా రాష్ట్రంలో గనులకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఐఐటీ(ఐఎస్ఎం) ధన్‌బాద్ ఏర్పాటు చేయనుంది. ఈ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, గనుల శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఆయా సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

# విమాన ప్రయాణికులకు భయంకరమైన అనుభవం!

**ఢిల్లీ :** ఢిల్లీ నుంచి పుణే వెళ్లాల్సిన ఒక స్పైస్‌జెట్ విమానంలో ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సుమారు రెండు గంటల్లో ముగియాల్సిన విమాన ప్రయాణం, సాంకేతిక లోపం వల్ల ఏకంగా తొమ్మిది గంటల సుదీర్ఘ నిరీక్షణగా మారి నరకాన్ని చూపించింది. ఊపిరాడక విమాన క్యాబిన్ 'గ్యాస్ ఛాంబర్'లా మారిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.

**అసలేమైంది?**

ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (టర్మినల్–1) నుంచి మంగళవారం రాత్రి 9:45 గంటలకు బయలుదేరాల్సిన స్పైస్‌జెట్ విమానం ఎస్‌జి–105, రాత్రి 10:30 గంటల వరకు ఆలస్యమైంది. ప్రయాణికులు విమానంలోకి ఎక్కిన తర్వాత ఏసీ పనిచేయకపోవడంతో విపరీతమైన వేడి, ఉక్కపోత మొదలైంది. విమానంలో సుమారు 150 మంది ప్రయాణికులు ఉండగా, అందులో గర్భిణులు, చిన్న పిల్లలు, వృద్ధులు కూడా ఉన్నారు. ఫ్లైట్‌లో వాతావరణం వేడెక్కుతున్నా, ప్రయాణికులు చెమటతో తడిసిపో తున్నా పైలట్లు విమానాన్ని రన్‌వే వైపు తీసుకెళ్లడం ప్రారంభించారు. ప్రయాణికులు ఫిర్యాదు చేయడంతో క్యాబిన్ సిబ్బంది బ్లోయర్లు ఆన్ చేయగా, లోపల మరింత వేడి పెరిగి శ్వాస తీసుకోవడం కష్టంగా మారింది. ఒక గర్భిణి ఊపిరాడక సొమ్మసిల్లిపడిపోయే పరిస్థితి రావడంతో ప్రయాణికులు తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు.

**రన్‌వేపైనే నిరసన**



పరిస్థితి విషమించడంతో విమాన టేకాఫ్‌ను రద్దు చేసి ప్రయాణికులను కిందకు దించారు. అయితే ప్రయాణికులు రన్‌వేపైనే దాదాపు రెండు గంటల పాటు కూర్చొని స్పైస్‌జెట్ యాజమాన్యానికి వ్యతిరే కంగా నినాదాలు చేశారు. 'ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడకండి.. స్పైస్‌జెట్‌ను మూసివేయండి' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్ర ఆలస్యమైనప్పటికీ వైద్య సహాయం అందించడంలో, మంచినీరు లేదా ఆహారం ఏర్పాటు చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించారని ప్రయాణికులు ఆరోపించారు. చివరకు సాంకేతిక బృందం వచ్చి పరిశీలించిన అనంతరం మరో ప్రత్యామ్నాయ విమా నాన్ని ఏర్పాటు చేశారు. ఆ విమానం బుధవారం ఉదయం 5:00 గంటలకు పుణేకు బయలుదేరింది.

**స్పైస్‌జెట్ స్పందన**

ఈ ఘటనపై స్పైస్‌జెట్ ప్రతినిధి స్పందిస్తూ... చివరి నిమిషంలో సాంకేతిక లోపం తలెత్తడం వల్లే విమానం ఆలస్యమైందని తెలిపారు. మరొక విమానాన్ని ఏర్పాటు చేసి ప్రయాణికులను పుణే చేర్చామని, ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేస్తున్నామని వెల్లడించారు.

# దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలి

## - "అనే నేను" శీర్షికతో తమ సంకల్పాన్ని తెలపుతూ పోస్టు చేయాలి

## : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడిని భాగస్వామ్యం చేసే లక్ష్యంతో మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అనే నేను" కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉదయం కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో మంత్రి "అనే నేను" కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా తన అభిప్రాయాన్ని అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం లభించి 2047 నాటికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆరోజు నాటికి వ్యక్తిగా తాము, తమ ప్రాంతం, దేశం ఏవిధంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారో తెలుపుతూ ప్రజలంతా సామాజిక మాధ్యమాలు వేదికగా తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. అదేవిధంగా తమ ప్రాంత, దేశ, రాష్ట్ర అభివృద్ధిలో తాను ఏవిధంగా భాగస్వామ్యం కావాలనుకుంటున్నారో తెలుపుతూ "అనే నేను" శీర్షికతో సామాజిక మాధ్యమాల్లో పోస్టుల ద్వారా తమ సంకల్పాన్ని తెలియజేయాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవంలోగా ప్రజలు స్వచ్ఛందంగా తమ అభిప్రాయాలను తెలుపుతూ తమ సామాజిక మాధ్యమ అకౌంట్ల ద్వారా తమ అభిప్రాయాలు తెలియజేయాలన్నారు. పౌరులు తమ అభిప్రాయాలను #ApGovernmentOfficial #IndependenceDay2026 #MyIndiaMyVision #PartnersInNationBuilding #ApOfficialNews పైన పేర్కొన్న యాష్ టాగ్‌లకు జత చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేయాలని మంత్రి ఆనం కోరారు.

# నగరంలో భారీ హర్ ఘర్ తిరంగా యాత్ర



**మచిలీపట్నం, (రాజధాని వార్తలు):** సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో చారిత్రాత్మక మచిలీపట్నంలో భారీ మువ్వన్నెల జెండా యాత్ర ఘనంగా జరిగింది. "హర్ ఘర్ తిరంగా" ప్రచార కార్యక్రమంలో భాగంగా రెండు వందల అడుగుల పొడవు భారీ మువ్వన్నెల పతాకంతో నిర్వహించిన ర్యాలీని ఎన్సీసీ 16వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రూపేష్ అవస్థి జెండా ఊపి ప్రారంభించారు. నగరంలోని వివిధ విద్యా సంస్థలు, పాఠశాలలకు చెందిన మూడు వందలకు పైగా ఎన్సీసీ క్యాడెట్లు త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శనగా దేశ భక్తి, వందే మాతరం, హర్ ఘర్ తిరంగా నినాదాలతో చేసిన ర్యాలీ ప్రజలను ఆకట్టుకున్నది. భారతి కళాసమితి డప్పు కళాకారులు ప్రదర్శన అగ్రభాగాన లయబద్ధమైన సంగీతంతో ఆకర్షణగా నిలిచారు. కోనేరు సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణ వీధులగుండా సాగి ఆంధ్ర జాతీయ కళాశాల వద్ద ముగిసింది. హర్ ఘర్ తిరంగా ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ, ప్రతి ఇంటా మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడమే కాకుండా, నషా ముక్త్ భారత్, టీబీ ముక్త్ భారత్ వంటి సామాజిక సందేశాలను ఇవ్వడమే లక్ష్యమని కల్నల్ రూపేష్ అవస్థి చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక ఘట్టాలకు కేంద్రమైన మచిలీపట్నంలో మువ్వన్నెల జెండాను జాతీయ పతాక రూపకర్త శ్రీ పింగళి వెంకయ్య స్వయంగా పనిచేసిన ఆంధ్ర జాతీయ కళాశాల వరకూ ప్రదర్శించడం ద్వారా విద్యార్థులు ఒక చారిత్రాత్మక అనుభవంలో భాగమయ్యారని సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ రమేష్ చంద్ర అన్నారు. అదేవిధంగా, ఈగల్ విభాగం సహకారంతో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలతో ఎన్సీసీ 16వ బెటాలియన్ కేడెట్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్సీసీ కమాండెంట్ చందన్ ఠాకూర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# ఆగస్టు 23న విజయవాడలో 'సృజనోత్సవం'

## - ఠాగూర్ గ్రంథాలయం ఆడిటోరియంలో రోజంతా సాహిత్య సాంస్కృతిక సందడి - కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్.బేగ్



**విజయవాడ, (రాజధాని వార్తలు):** కవులు, రచయితలు, కళాకారుల్ని ప్రోత్సహించేందుకు మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఆగస్టు 23న ఆదివారం విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో జరపబోతున్న 'సృజనోత్సవం' కార్యక్రమం విజయవంతం కావాలని ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్.బేగ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ కరపత్రాన్ని బుధవారం ఠాగూర్ గ్రంథాలయం ఆడిటోరియంలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాడుక భాష పితామహుడు గిడుగు రామమూర్తి జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ముందుగానే జరపబోతున్న కార్యక్రమాల్ని అందరూ విజయవంతం చేయాలన్నారు. తెలుగు భాష, భాషతో పాటు సంస్కృతి సంప్రదాయాల్ని మరింత మెరుగుపరిచే విధంగా కార్యక్రమాల్ని రూపొందించాలని నిర్వాహకులకు తెలిపారు. గ్రంథాలయాలు మరింత అభివృద్ధి చెందేలా, విద్యార్థులు అధిక సంఖ్యలో గ్రంథాలయాలకు వచ్చేలా రూపొందించే వినూత్న కార్యక్రమాలకు గ్రంథాలయం ఎప్పుడూ ఆహ్వానం పలుకుతుందన్నారు. మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు, మినీ స్కిట్స్, కవి సమ్మేళనాలు, పుస్తకావిష్కరణలు, గజల్ గానం, గిడుగు సేవా పురస్కారాలు వుంటాయన్నారు. ఉదయం 10 గంటలకు 'కళాక్షేత్ర ది డాన్స్ అకాడమీ' నిర్వాహకులు ఎ.గీత, పి.మౌనిక శిష్యబృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. హాజరైన కవులు, కళాకారులందరికీ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశామన్నారు. శాలువా, జ్ఞాపికతో సత్కారం వుంటుందన్నారు. కవి సమ్మేళనం కోసం 8332903156 నెంబరులో సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో సృజనోత్సవం పర్యవేక్షకుడు చొప్పా రాఘవేంద్రశేఖర్, కల్చరల్ విభాగం పర్యవేక్షకుడు వై.డి.ఆనంద్, విష్ణుభొట్ల రామకృష్ణ, గ్రంథాయాధికారిణి కె.రమాదేవి పాల్గొన్నారు.

# డిసెంబరు 1 నాటికి '95-95-99' లక్ష్యాల సాధన

## - ఎయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ధ్యేయం - వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు - 60 రోజుల ప్రత్యేక అవగాహన ప్రచారాన్ని ప్రారంభించిన మంత్రి - డిజిటల్ పర్యవేక్షణకు 'సురక్ష' డ్యాష్‌బోర్డ్ ఆవిష్కరణ

**అమరావతి, (రాజధాని వార్తలు):** హెచ్ఐవీ, ఎయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, 2026 డిసెంబరు 1 నాటికి నిర్దేశిత '95-95-99' లక్ష్యాలను వంద శాతం సాధించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ సాధనలో యువతతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఏపీ శాక్స్) ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన '60 రోజుల ప్రత్యేక సమాచార, విద్య, ప్రచారం పేరుతో తయారు చేసిన కార్యాచరణ ప్రణాళిక అమలు కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్ఐవీ నియంత్రణలో రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. గతంతో పోలిస్తే కొత్త హెచ్ఐవీ ఇన్ఫెక్షన్లు 77 శాతం, మరణాలు 87 శాతం తగ్గడం ఇందుకు నిదర్శనమన్నారు. ఈ క్రమంలో అంచనా వేసిన హెచ్ఐవి బాధితుల్లో 95 శాతం మందికి హెచ్ఐవి వచ్చినట్లు తెలిసి ఉండాలని, తెలిసిన వారిలో 95 శాతం మంది మందులు వాడుతూ ఉండాలని, మందులు వాడే వారిలో 99 శాతం మందికి వైరల్ లోడ్ బాగా తగ్గి ఉండాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. ఈ మూడు కేటగిరీల్లో రాష్ట్ర ప్రభుత్వం 88-87-96.2 శాతం మేర పురోగతిని సాధించిందని చెప్పారు. మిగిలిన లక్ష్యాన్ని(95-95-99) డిసెంబరు 1 గడువులోగా లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు.

**డిసెంబరు లక్ష్యంపై కేంద్రీకృత కార్యాచరణ**

ఈ మూడు దశల్లో ఎక్కడ లోటు ఉందో గుర్తించి.. అక్కడే ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల వారీగా పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ లక్ష్యాల సాధనలో యువతను ప్రధాన భాగస్వామ్యం చేయాలని, సామాజిక మాధ్యమాల ద్వారా సందేశాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

**'సురక్ష'తో జిల్లాల వారీగా పర్యవేక్షణ**

హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమాల పురోగతిని, జిల్లాల వారీగా ఉన్న లోటుపాట్లను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు తయారు చేసిన 'సురక్ష డ్యాష్‌బోర్డ్'ను మంత్రి ఆవిష్కరించారు. దీని ద్వారా ఏ జిల్లాలో పురోగతి ఎలా ఉంది? ఎక్కడ లోటు ఉంది? ఎక్కడ ప్రత్యేక దృష్టి అవసరం? ఏ ప్రాంతాల్లో చర్యలను వేగవంతం చేయాలి? వంటి అంశాలను గుర్తించి తదనుగుణంగా కార్యాచరణ చేపట్టే అవకాశం ఉంటుంది.

**యువతతో 60 రోజుల ప్రత్యేక ప్రచారం**

రాబోయే 60 రోజుల పాటు గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, ఇంజినీరింగ్ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జి.వీరపాండియన్ తెలిపారు. ఎయిడ్స్ రహిత దేశం కోసం సన్నద్ధీకరణలో భాగంగా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మార్గదర్శకాల ప్రకారం డిసెంబరు నాటికి 'సురక్షిత్, సురక్షిత్



ప్లస్' లక్ష్యాలను సాధించే దిశగా కార్యాచరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. జానపద కళాజాతాలు, సామాజిక మాధ్యమాలు, కరపత్రాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించాలని తెలిపారు.

**తల్లి నుంచి బిడ్డకు సంక్రమణ నివారణ**

గర్భిణీలకు ముందస్తుగా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించి.. అవసరమైన వైద్య సేవలు, చికిత్స అందించడం ద్వారా తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవీ సంక్రమించకుండా చర్యలు తీసుకోనున్నట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ చక్రధర్ బాబు తెలిపారు. అవసరమైన వారికి సకాలంలో చికిత్స అందేలా సేవలను బలోపేతం చేయనున్నట్లు పేర్కొన్నారు.

**ఏఆర్‌టీ కేంద్రాల పనితీరుపై సమీక్ష**

జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ఏఆర్‌టీ కేంద్రాల పనితీరును సమీక్షించడంతో పాటు.. చికిత్స పొందుతున్న వారి కొనసాగింపును పర్యవేక్షిస్తున్నామని ఏపీ శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ స్మరణ్ రాజ్ తెలిపారు. హెచ్ఐవీ నిర్ధారణ అయిన వారికి చికిత్స అందేలా, చికిత్సలో ఉన్నవారికి నిరంతర సేవలు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. రాబోయే 60 రోజుల్లో చేపట్టే ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలు, వల్నరబుల్ వర్గాల వరకు విస్తరించనున్నారు. యువత, స్వచ్ఛంద సంస్థలు, వైద్య సిబ్బంది, విద్యాసంస్థలు, ప్రసార మాధ్యమాల భాగస్వామ్యంతో ప్రచారాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్తామన్నారు. గర్భిణీల పరీక్షలు, తల్లి నుంచి బిడ్డకు సంక్రమణ నివారణ, ఏఆర్‌టీ చికిత్స కొనసాగింపు, వైరల్ లోడ్ నియంత్రణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నారు. ప్రతి జిల్లాలోని గ్యాప్‌ను గుర్తించి.. దానికి తగిన చర్యలు తీసుకుంటాం. గుర్తింపు నుంచి చికిత్స వరకు, చికిత్స నుంచి వైరల్ లోడ్ నియంత్రణ వరకు ప్రతి దశను పర్యవేక్షిస్తాం. ఇప్పటికే సాధించిన పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లి ఎయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణ దిశగా అడుగులు వేస్తాం" అని ప్రాజెక్ట్ డైరెక్టర్, స్మరణ్ రాజ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ శాక్స్ ఇన్‌ఛార్జి అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ భాగ్యలక్ష్మి, జేడీ ఐ ఈ సి డాక్టర్ మంజుల, జేడీటిఐ సుకుమార్, జేడీ బి. ఎస్. డి, సి.ఎస్.టి డాక్టర్. శ్రీనివాస వర్మ, జేడీ బి.టి.ఎస్ డాక్టర్ చక్రవర్తి ఈ ప్రచార కార్యక్రమంలో భాగస్వాములైన రాష్ట్రంలోని ముఖ్యమైన స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఉపరితల ఆవర్తన ప్రభావంతో రేపటికి వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. బుధవారం (12-08-2026) మన్యం, అల్లూరి, పోలవరం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కోనసీమ, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈదురు గాలులు, ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల క్రింద, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడొద్దని సూచించింది.

మంగళవారం సాయంత్రం 6 గంటల నాటికి అనకాపల్లి జిల్లా కైలాసపట్నంలో 70.7మిమీ, రాంబిల్లిలో 65మిమీ, ఎలమంచిలిలో35.7మిమీ, పెంజెరువులో 32.7 మి.మీ, దార్లపూడిలో 28.2మిమీ, తూర్పుగోదావరి జిల్లా రంగంపేటలో 22.7 మి.మీ. రికార్డైందని తెలిపింది.

# ఎంపీపీ ఎస్ మోడల్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించిన అధికారులు




**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలంలో ఎంపీపీ ఎస్ మోడల్ ప్రైమరీ స్కూల్‌ను కాకినాడ జిల్లా సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంవో) వి.జగన్మోహన్, మండల విద్యా శాఖ అధికారి కె.బి.కృష్ణవేణి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల అకాడమిక్ స్థాయిలను పరిశీలించి, వారి అభ్యసన సామర్థ్యాలను సమీక్షించారు. పాఠశాలలో విద్యార్థుల బోధనకు వినియోగిస్తున్న జాదూ పితారా కిట్స్, టీఏఆర్ఎల్ మెటీరియల్ను అధికారులు పరిశీలించారు. విద్యార్థులు ఆయా బోధనా సామగ్రిని ఏ విధంగా వినియోగిస్తున్నారో స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జాదూ పితారా కిట్స్, టీఏఆర్ఎల్ మెటీరియల్ ద్వారా విద్యార్థులు ఉల్లాసంగా, ఆసక్తిగా, అర్థవంతంగా నేర్చుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని అధికారులు పేర్కొన్నారు.

ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఈ బోధనా సామగ్రి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో నేర్చు కోవాలనే ఆసక్తిని పెంచేలా ఇలాంటి బోధనా పద్ధతులను సమర్థ వంతంగా వినియోగించాలని సూచించారు.

# కాఫీవిత్..కరీముల్లా కవిత్వం 4040

జంతర్ మంతర్ సాక్షిగా లాంగ్ మార్చ్ మొదలైంది..
భయమెరుగని కవి ఈ "సాయిబు..ఈ కవి"షేక్ కరిముల్లా"!!
స్వేచ్ఛ అంచున కవి కరిముల్లా...!!
కాకుల గోల కర్ణ కఠోరంగా మారి సరికొత్త సూర్యుడ్ని ఆవిష్కరించుకుంటాయి..!!
ఇండియా అంటే, నాలుగు మందిరాలు, నాలుగు మసీదులు, గుప్పెడు మట్టి, గుప్పెడు విశ్వాసాలు కాదురా.!
శతాబ్దాల "సామరస్య భావాల చరిత్ర" అన్న కవి కరిముల్లా..
ఆధునిక తెలుగు సాహిత్యంలో చిరకాలం గుర్తుంచుకోవాల్సిన కవి..!.

ఆధునిక తెలుగు సాహిత్యంలో "ప్రగతి శీల ఇస్లాంవాద "కవి 'షేక్ కరీముల్లా'.తెలుగు ముస్లిం మైనారిటీ సాహిత్యంలో ఈ 'సాయిబు' కరీముల్లాది ప్రత్యేక స్థానం. ఇప్పటికే పాఠశాలల్లోని ప్రభుత్వ 'సిలబస్'లో కరీముల్లా కవిత్వాన్ని పాఠ్యాంశాలుగా పెట్టారు. కరీముల్లా 'సాయిబు' దీర్ఘకావ్యం ఇతర భాషల్లోకి అనువదించబడింది. కరీముల్లా సాహిత్యంపై 'నాగా ర్జున యూనివర్సిటీ'లో ఓ విద్యార్థి పరిశోధన చేసి 'పిహెచ్ డి ' పట్టా కూడా పొందాడు. మరికొందరు.. కూడా కరీముల్లా ఇస్లాం వాద సాహిత్యంపై పరిశోధన చేస్తున్నారు."తెలుగు సాహిత్య చరిత్రలో ముస్లింల సేవ "అన్న అంశంపై ఓ అధ్యాయం పెడితే అందులో 'సాయిబు' కరీముల్లా ముందు వరుసలో వుంటాడు.! ఈరోజు కాఫీటైమ్లో షేక్ కరిముల్లా రాసిన రెండు కవితల్ని చూద్దాం.!!

"స్వప్నాలన్నీ కలగల్సి మసకబారిన కళ్లను నులిమి నిజాల పొద్దు చూసాక
మరుగుతున్న రక్తంతో నేల నిండా విస్తరిస్తున్నాయి.చలికి ముడుచుకుని కూర్చున్న
పికిలి పిట్టొకటి హుషారుగా ఎగిరి యుద్ధ సైరన్ మోగిస్తుంది. కలలన్నీ కలతల్ని బ్యాగుల్లో సర్ది
నిర్వేదనల్ని ఆవలికి నెట్టేసి నిప్పుల వంతెనపై నడుస్తున్నాయి. వణుకుతున్న తోడేళ్ళ సైగతో
గుంటనక్కల గుంపొకటి దిగంబరంగా మారి అబద్దాల మేకుల్ని టివి స్టూడియోల్లో నాటుతూ
పాలకుల పాదసేవ చేసుకుంటున్నాయి.కలల జడివాన కురుస్తుంది ఊర్లకు ఊర్లు వాగులౌతున్నాయి.
వాగులన్నీ ఛలో ఢిల్లీ అంటూ పొంగుతున్నాయి. ఫాసిస్టు పాలకుల్లారా ! సమస్య నీట్ కాదు
ధ్వంసం కాబడ్డ వ్యవస్థ సమాధి ఫలకంలా మారిన భవిష్యత్తు. దేశం దేశమంతా మీరు చెరసాలలా మార్చాక
ఉరకలెత్తే యువతరాన్ని నిర్బంధాలతో నిలేయలేవు. జంతర్ మంతర్ సాక్షిగా లాంగ్ మార్చ్ మొదలైంది
కాకి శవం చుట్టూ మూగిన కాకుల గోల కర్ణ కఠోరంగా మారి సరికొత్త సూర్యుడ్ని ఆవిష్కరించుకుంటాయి..
లాంగ్ మార్చ్ కవి కరీముల్లా..!! "లాంగ్ మార్చ్" ??? - కవి కరీముల్లా
ఇది ప్రతిఘటన కవిత.."నిద్రపోతున్న వాళ్ళను...
నిద్ర లేపే సైరన్" ఇది...ఈ కవిత చదివిన తర్వాత గుండె భారమవుతుంది. కానీ,"నిప్పుల వంతెన"
మీద నడిచినట్లు వుంటుంది. "స్వప్నాలు చచ్చాయి. ఇక నిర్వేదం కాదు, యుద్ధం"
ఇది వ్యక్తిగత బాధ కాదు. వ్యవస్థ మొత్తం కుళ్ళి పోయినప్పుడు వచ్చే సామూహిక కోపం. బాధ..!
ఈ కవితలో కవి కరిముల్లా శక్తివంతమైన పద చిత్రాలు వాడారు..
మసకబారిన కళ్లను నులిమి నిజాల పొద్దు చూసాక-కలలు కనడం ఆపేసాం.ఇప్పుడు నిజాన్ని చూసాం.
చూసాక రక్తం మరుగుతోంది. చలికి ముడుచుకున్న పికిలి పిట్ట హుషారుగా...
యుద్ధ సైరన్ మోగిస్తుంది-అతి చిన్నవాడు కూడా లేచాడు. భయం పోయింది.ఇక పోరాటమే శరణ్యం.
నిప్పుల వంతెనపై నడుస్తున్న కలలు-ఇక ఈజీ... దారి లేదు. కాలుతున్నా నడవాల్సిందే. అదే విప్లవం.
గుంటనక్కల గుంపు అబద్దాల మేకుల్ని టివి స్టూడియోల్లో నాటుతుంది-మీడియా, అధికారం కలిసి చేస్తున్న
మోసాన్ని పేరు పెట్టి పిలిచారు. "పాలకుల పాద సేవ" ఎంత కటువైన సత్యం ఇది..
వాగులన్నీ ఛలో ఢిల్లీ అంటూ పొంగుతున్నాయి-వ్యక్తిగత బాధలు కలిసి వరదలయ్యాయి. ఇప్పుడు అది ఉద్యమం.
కరీముల్లా కోపం ఎవరిపై? ఫాసిస్టు పాలకులపై ఆయన కోపం. వాళ్ళు దేశాన్ని
చెరసాలగా మార్చారు. వ్యవస్థ ధ్వంసమైంది. భవిష్యత్తు సమాధి ఫలకం అయింది.
గుంటనక్కల గుంపు..అబద్దాలు ప్రచారం చేస్తూ అధికారానికి సేవ చేస్తున్నారు..యువతరం..
నిర్బంధాలతో ఆపలేని ఉరకలెత్తే శక్తి....అసలు సమస్య నీట్ కాదు.అంటే ఇది ఒక ఎగ్జామ్ గురించి కాదు.
ఇది మొత్తం వ్యవస్థ కుప్పకూలడం గురించి. రాశారు కవి.
ఆశా కిరణం!!
అంత చీకటి తర్వాత కూడా ఆశ ఉంది.-కాకి శవం చుట్టూ మూగిన కాకుల గోల -ప్రజల నిరసన కర్ణ
కఠోరంగా మారి- ఆ గోల పెద్దదై, భరించలేనిదై సరికొత్త సూర్యుడ్ని ఆవిష్కరిస్తుంది-పాత వ్యవస్థ పోయి
కొత్త వెలుగు వస్తుంది.అంటే..నిరసనయే కొత్త ఉదయాన్ని తెస్తుంది..
ఈ కవిత చదివాక మనం ఈ రెండు పనులు చేయలేం:

1. నిశ్శబ్దంగా కూర్చోలేం, 2. "నాకేంటి" అని తప్పించుకోలేం, లాంగ్ మార్చ్ మొదలైంది..అనగానే మన కాళ్లు కూడా నడవాలనిపిస్తాయి.! ఈ కవిత ఓ చైతన్య ప్రవంతి..అభ్యుద పతాక. "స్వేచ్ఛ అంచున ఎవరో చుట్టూ....ఉచ్చు బిగిస్తున్న అనుభూతి జీవన చిత్రాన్ని కొల్లగొడుతున్నట్లు నా శ్వాస నాకే బరువెక్కుతుంది. రోమాలు సూచికై నిక్కబొడుచుకుంటే రాలే బిందువులు
రెండే మధనం అనంత సాగరం రాత్రి నిశ్శబ్దంలో కుక్క డొక్కల సంగీతం వింటూ గాయాలకు విసనకర్రనౌతాను
అంతా దొరికినట్టే ఉంటుంది ఏదీ దొరకదు భద్రంగా ఉన్నాననే భరోసా స్వేచ్ఛ అంచున కత్తి వేలాడుతుంటుంది
అంతా నా వాళ్లే అనుకుంటా నవ్వు చివర వంకర వెక్కిరింత ప్రయాణం ఆగదు రెండక్షరాలు ఎంత బలమైనవి."!
స్వేచ్ఛ అంచున..కవి కరీముల్లా..!!
ఈ కవికరిముల్లా స్వేఛ్ఛా పిపాసి..కవితాలోక నివాసి.కవి నిరంకుశః...అనే కంటే కవి స్వేఛ్ఛా
జీవి అంటేనే బాగుంటుందంటాడు.."కవి స్వేఛ్ఛా ప్రియుడు..కవిత్వాకాశంలో స్వేఛ్ఛావిపంచి కవి..
అక్షరాలకు సంకెళ్ళులేవు..అక్షరాల సృష్టికర్తకు సంకెళ్ళా?..ఆలోచనకే అందని ప్రశ్న?
అయితే...ప్రస్తుతం దేశంలోని అప్రకటిత ఎమెర్జెన్సీలో మన చేతులకు కనబడని సంకెళ్ళున్నాయి.ఏది రాయా
లన్నా.ఎవరి గురించి రాయాలన్నా..ఒకటికి, రెండు సార్లు ఆలోచించే పరిస్థితి నెలకొని వుంది.
రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ అంచున ఎవరో మన చుట్టూ...'ఉచ్చు' బిగిస్తున్న అనుభూతి.ఎవరో జీవన చిత్రాన్ని
కొల్లగొడుతున్నట్లుంది..తెరవెనుక రాజ్య దురహంకారంతోమన శ్వాస మనకే బరువెక్కుతున్న అను..భూతి అంటాడు ఈ ..గుంటూరు
జిల్లా వినుకొండకవి "కరీముల్లా".!!
ఇప్పుడు కలం పట్టుకొని కాగితం ముందేసుకుంటే, రోమాలు సూచికై నిక్కబొడుచుకుంటేరాలే బిందు
వులు రెండే.ఇక మధనం అనంత సాగరమే! రాత్రి నిశ్శబ్దంలో కుక్క డొక్కల సంగీతం వింటూ...
గాయాలకు విసనకర్రనౌతాం..అంతా దొరికినట్టే ఉంటుంది.ఏదీ దొరకదుమనం భద్రంగా ఉన్నామనే భరోసా లేదు..
మన స్వేచ్ఛ అంచునకత్తి వేలాడుతుంటుంది.అంతా మన వాళ్లే అనుకుంటాం..!
కానీ, వాడి 'నవ్వు' చివర ఓ వంకర వెక్కిరింతఎంత వద్దనుకున్నా కనిపిస్తుంది.
అయినా....ఈ అక్షర ప్రయాణం ఆగదు...అవును మరి....'కవి ' (కనిపించేవాడు..వినిపించేవాడు)
అనే.....ఆ రెండక్షరాలు ఎంత బలమైనవి." అంటాడు కరీముల్లా...
అంతేకదా.., ప్రతీ అక్షరం ఓ నిప్పుకణిక...ముట్టుకుంటే...భగ్గు..అది వాడైనా...
చివరకు వాడి రాజ్యాధికారమైనా..,.అంటున్నాడీ కవి కరీముల్లా..!! ఎ.రజాహుస్సేన్...!!

# ధైర్యముంటే నెల్లూరులో బహిరంగ చర్చకు రండి

## - వైకాపా నేతలకు నుడా చైర్మన్ కోటంరెడ్డి సవాల్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గత ప్రభుత్వ హయాంలో జరిగిన దౌర్జన్యాలు, రౌడీయిజం, అప్పుల ఊబి నుంచి రాష్ట్రాన్ని కాపాడి, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అద్భుతంగా ప్రగతి పథంలో నడుస్తుందని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నారా లోకేష్ చొరవతో డీఎస్సీ ద్వారా 16,000 పైచిలుకు టీచర్ పోస్టులను ప్రకటించి భర్తీ చేస్తుంటే కర్నూలులో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ఉత్సాహంతో వేడుకలు చేసుకున్నారని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో తమకు కనీసం ఎన్నికల్లో పోటీ చేసేందుకు మనుషులు కూడా దొరకరనే భయంతో వైకాపా నేతలు డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎలాంటి ఆధారాలు, పస లేని ఆరోపణలతో డీఎస్సీపై రెండుసార్లు కోర్టుకు వెళ్లి భంగపడ్డారని విమర్శించారు. గతంలో వైకాపా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్ బొమ్మల క్యాలెండర్ ఇచ్చి నిరుద్యోగులను ఘోరంగా మోసం చేసిందని, ఐదేళ్ల పాలనలో ఒక్క ఫ్యాక్టరీ లేదా రూపాయి పెట్టుబడి కూడా తేలేకపోయిందని దుయ్యబట్టారు... నాడు పోలీసులను అడ్డుపెట్టుకుని రాష్ట్రాన్ని పరిపాలించి, హత్యలను ప్రోత్సహించి, తమపై 64 అక్రమ కేసులు పెట్టిన చరిత్ర వైకాపాదని మండిపడ్డారు. ఈ రోజు కాకాణి గోవర్ధన్ రెడ్డి వంటి నేతలు అరెస్టులు, ధర్నాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వైకాపా నాయకులు 30 ఏళ్లలోపు యువతతో జెన్-జి పేరుతో చేస్తున్న నిరాహార దీక్షల్లో రాజానాల, నాగభూషణం, మొక్కాంబాల, ధూళిపాళ్ల వంటి పాత ముఖాలు తప్ప ఒక్క నిరుద్యోగి గానీ, టీచర్ గానీ కన పడలేదని ఎద్దేవా చేశారు. చివరికి ఆందోళనల్లో వెంకటేశ్వర స్వామి గోవింద నామాలను కూడా వక్రీకరించి పాటలు పాడారని, గతంలో స్వామితో పెట్టుకున్న నాయకులు ఎలా నాశనమయ్యారో తెలుసుకోవాలని హెచ్చరించారు. మరోవైపు చంద్రబాబు గారి నేతృత్వంలో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, నెల్లూరు కిసాన్ సెజ్‌లో సుమారు 6,000 కోట్ల అంచనా వ్యయంతో టాటా పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన జరగబోతోందని, మరో 8,000 ఉద్యోగాల భర్తీకి లోకేష్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని స్పష్టం చేశారు. చివరగా, వైకాపా మాజీ మంత్రులు అనిల్ కుమార్ యాదవ్, కాకాణి గోవర్ధన్ రెడ్డిలు తమ హయాంలో జిల్లాకు ఒక్క ఫ్యాక్టరీ అయినా తెచ్చారా అని నిలదీశారు. లోకేష్ భాషపై విమర్శలు చేసే కాకాణి ఇంగ్లీషులోనో, తమిళంలోనో మాట్లాడగలరా అని ప్రశ్నించారు. గతంలో గురువులను మద్యం షాపుల ముందు క్యూ లైన్లలో నిలబెట్టి అవమానించిన వైకాపా ప్రభుత్వం ఒకటైతే, ఈ రోజు ఉపాధ్యాయులను గురుపూజోత్సవం ద్వారా గౌరవిస్తున్నది కూటమి ప్రభుత్వమని కొనియాడారు. డీఎస్సీ, అభివృద్ధి, పరిశ్రమలపై ధైర్యముంటే వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి లోకేష్‌తో చర్చకు రావాలని, లేదా స్థానిక వైకాపా నాయకులు నెల్లూరు వేదికగా తమతో బహిరంగ చర్చకు సిద్ధమవ్వాలని సవాల్ విసిరారు. లేనిపక్షంలో హిందూ సమాజానికి, ఉపాధ్యాయులకు, లోకేష్‌కి వైకాపా నేతలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు.

# పారిశుధ్య కార్మికులకు ఆరు నెలల జీతాలు విడుదల

## - సూపరింటెండెంట్ డాక్టర్ షరీనాకు కృతజ్ఞతలు తెలిపిన కార్మికులు



**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఆరు నెలలుగా బకాయి పడిన వేతనాలు విడుదల చేశారు. గత కొన్ని రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు చేసినందుకు స్పందించి కాం ట్రాక్టర్‌తో మాట్లాడి బకాయి వేతనాలు అందేలా కృషి చేసిన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనాకు కార్మికులు, కార్మిక సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఏరియా ఆస్పత్రిలో పారిశుధ్య కార్మికులు సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, ఆర్ఎంఓ ప్రసన్నను కలిసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఏడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇటీవల ఒక నెల జీతం అందిందని తెలిపారు. సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా ప్రత్యేకంగా స్పందించి కాంట్రాక్టర్‌తో మాట్లాడటంతో ఆరు నెలల బకాయి వేతనాలు అందినట్లు కార్మికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ షరీనా, ఆర్ఎంఓ ప్రసన్నలను కార్మికులు శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సీవీఆర్.కుమార్, కే.నారాయణ, జీ.శశికుమార్, షేక్ జమాలుల్లా, వై.సునీల్‌తో పాటు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు నగదు ప్రోత్సాహకం

## - మండలంలోని 42 మంది విద్యార్థులకు నగదు, మెమెంటో బహుకరణ





**అల్లవరం, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాల, కళాశాలలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలలో ప్రతిభ కనబరిచి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఇరు చారిటబుల్ ట్రస్ట్‌లు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, డా.బి ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల/కళాశాల గోడి నందు 2025-26లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రధమ స్థానం, ఇంటర్మీడియట్‌లో ప్రధమ స్థానం, జడ్. పి.హెచ్ యస్.కొమరగిరిపట్నంలో ఎన్ ఎమ్ ఎమ్ యస్ సాధించిన 42 మంది విద్యార్థులకు మోసుగంటి గంగయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ అండ్ ఛార్టిబుల్ ట్రస్ట్ కొమరగిరిపట్నం వారిచే రూ 55,000 (ఏభై ఐదు వేలు)నగదు బహుమతులు, మెమెంటోలను, రుద్రరాజు సీతాపతిరాజు మెమోరియల్ ఎడ్యుకేషనల్ అండ్ ఛార్టిబుల్ ట్రస్ట్ గోడిలంక వారిచే రూ.10 వేలు రూపాయలు నగదు బహుమతులు, మెమెంటోలను ఆగష్టు 15న విద్యా ర్థులకు బహూకరించేందుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ట్రస్ట్ అధ్యక్షులు మంగళవారం అందజేశారు. విద్యార్థులలో పోటీ తత్వాన్ని ప్రోత్సాహించేందకు ఈ రెండు ట్రస్టులు చేస్తున్న విద్యా సేవలను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇరు ట్రస్టుల అధ్యక్షులు మోసుగంటి వెంకటేశ్వరరావు, రుద్రరాజు రమేష్ రాజు, ట్రస్ట్ కార్యదర్శి విజయకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, చిట్టుమేను శ్రీ వేంకటేశ్వరరావు, వై ప్రభాకర్, అడబాల శ్రీనివాస్, ఆకుల దుర్గాప్రసాద్, కె.సత్యనారాయణ, కె.నాగగణేష్, రామా సత్యవతి, సునీత, పద్మావతి పాల్గొన్నారు.

# 102 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలను జండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** ప్రసూతి తల్లులు, నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. అమలాపురం కలెక్టరేట్ కలెక్టర్ ప్రాంగణంలో మంగళవారం ఎమ్మెల్యే అయిత బత్తుల ఆనందరావు, కలెక్టర్ మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనాతో కలిసి జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) ఆధ్వర్యంలో వేదావిద్య ఫౌండేషన్, శ్రీనివాస టూర్స్ అండ్ ట్రావెల్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ప్రసూతి తల్లులు మరియు నవజాత శిశువులకు 102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏరియా ఆసుపత్రులకు 300 ప్రసూతి తల్లులు మరియు నవజాత శిశువులకు 102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు ప్రారంభించడం జరిగిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రు లకు 102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ 5 వాహనాలు మంజూరు చేయడం జరిగిందని వాటిలో అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 2 వాహనాలు, రామచంద్రపురం ప్రభుత్వ ఆసుపత్రికి 2 వాహ నాలు, పి.గన్నవరం సి.హెచ్.సికి 1 వాహనము పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గర్భిణీలు, బాలింతలు శిశువులకు అవసరమైన ఆరోగ్య సేవలు సకాలంలో అందేలా రవాణా సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణీలు, తల్లులు, చిన్నారులకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఈ వాహన సేవలను సమర్థవంతంగా నిర్వహించి, అర్హులైన వారికి సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కార్తీక్, డిపిఎంఓ డా.టీకే శ్రీనివాసరావు, ముమ్మిడివరం సిహెచ్సి గైనకాలజిస్ట్ డా.జీవివి సత్య కుమార్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల భద్రతపై కేంద్రం ప్రత్యేక దృష్టి

## - పాఠశాలల భద్రతపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర మంత్రి సమాధానం - దేశవ్యాప్తంగా 8,600 పాఠశాలల్లో నేషనల్ స్కూల్ సేఫ్టీ ప్రోగ్రామ్ - ఎన్ డి ఆర్ ఎఫ్ ద్వారా 13 వేల స్కూల్ సేఫ్టీ కార్యక్రమాలు, 43 లక్షల మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, ఉపాధ్యాయుల శిక్షణ, మాక్ డ్రిల్స్, పాఠశాల విపత్తు నిర్వహణ ప్రణాళికలు, భద్రతా చర్యలపై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్లమెంటులో లిఖితపూర్వకంగా కొన్ని ప్రశ్నలు అడిగారు. వీటికి మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ అమలు చేసిన నేషనల్ స్కూల్ సేఫ్టీ ప్రోగ్రామ్‌ను 2011 జూన్‌లో రూ.48.47 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ కింద 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 43 జిల్లాల్లో మొత్తం 8,600 పాఠశాలలను కవర్ చేసి, 2019 మార్చి నాటికి ఈ కార్యక్రమాన్ని ముగించినట్లు వివరించారు. ఎన్ డి ఎం ఏ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పాఠశాలల భద్రతా అవగాహన కార్యక్రమాలను చేపట్టినట్లు నిత్యానంద్ రాయ్ తెలిపారు. ఇందులో భాగంగా ఢిల్లీలోని 2,082 పాఠశాలల్లో సుమారు 12.02 లక్షల మంది విద్యార్థులు, 58,570 మంది ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఆరు రాష్ట్రాల్లోని ఆరు జిల్లాల్లో 1,793 పాఠశాలల్లో నిర్వహించిన పైలట్ కార్యక్రమాల ద్వారా 2.60 లక్షల మంది విద్యార్థులు, 54 వేల మంది ఉపాధ్యాయులకు భద్రతా విధానాలపై అవగాహన పెంచారు. అలాగే ఎన్ డీ ఆర్ఎఫ్ ద్వారా ఇప్పటివరకు నిర్వహించిన 13 వేల స్కూల్ సేఫ్టీ కార్యక్రమాల ద్వారా 43 లక్షల మందికి పైగా విద్యార్థులు ప్రయోజనం పొందినట్లు వెల్లడించారు.

# మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పరిగణిస్తారని పేర్కొన బాపట్ల




**బాపట్ల, (రాజధాని వార్తలు):** భారత ప్రభుత్వ సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పత్రికా సమాచార విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా మరియు గ్రామీణ పాత్రికేయుల కోసం బాపట్లలో నిర్వహించిన 'వార్తాలాప్' మీడియా అవగాహన కార్యశాలను బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ ప్రారంభించారు. భారత ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా ప్రచారం చేయడంతో పాటు, సమకాలీన జర్నలిజం, విజయగాథలు, రిపోర్టింగ్, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు పత్రికా సమాచార కార్యాలయం ఈ మీడియా అవగాహన కార్యశాలను నిర్వహించింది. బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్, ఈ వార్తాలాప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, విలేకరులను ఉద్దేశించి ప్రసంగించారు. మీడియాను ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పరిగణిస్తారని, సమాజానికి సమాచారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. సాంప్రదాయ మీడియా నుంచి డిజిటల్ వేదికల వరకు మీడియా రంగంలో భారీ పరివర్తన చోటు చేసుకుందని ఆయన పేర్కొన్నారు. మీడియా రంగానికి గల నైతిక విలువలు, బాధ్యతాయుతమైన జర్నలిజం ప్రాముఖ్యతను ఆయన వివరించారు. సమాజానికి దోహదపడే సానుకూల, విశ్వసనీయమైన, విలువైన సమాచారాన్ని ప్రజలకు అందించాలని విలేకరులను కోరారు. సామాజిక మాధ్యమాలు వేగవంతమైన, శక్తివంతమైన సమాచార సాంకేతిక సాధనాలుగా ఆవిర్భవించాయని, సమాచార ప్రామాణికతను నిర్ధారిస్తూనే ఈ వేదికలను బాధ్యతాయుతంగా, నిర్మాణాత్మకంగా ఉపయోగించుకోవాలని విలేకరులకు పిలుపునిచ్చారు. విలేకరులను ఉద్దేశించి పిఐబి విజయవాడ డైరెక్టర్ జి.సురేష్ కుమార్, ఐఐఎస్, మాట్లాడుతూ.. వివిధ విధానాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులపై ప్రామాణికమైన, వేగవంతమైన సమాచారాన్ని అందించడం ద్వారా ప్రభుత్వానికి, విలేకరులకు మధ్య పిఐబి ముఖ్యమైన అనుసంధానకర్తగా పనిచేస్తుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు వివిధ ప్రతిష్టాత్మక పథకాలు, ప్రణాళికలు, అభివృద్ధి కార్యకలాపాలపై మీడియాకు విస్తృతమైన అవగాహన కల్పించడానికి తోడ్పడతాయన్నారు. సంచలనాత్మక వార్తలకు బదులుగా సమకాలీన జర్నలిజం, విజయగాథలపై మరింత దృష్టి సారించాలని పిఐబి డైరెక్టర్ సురేష్ కుమార్ పాత్రికేయులను కోరారు. సామాజిక మాధ్యమాల ద్వారా వేగంగా సమాచార వ్యాప్తి జరుగుతున్న ప్రస్తుత తరుణంలో విశ్వసనీయమైన, ధృవీకృత సమాచారం తప్పుడు సమాచార వ్యాప్తిని అరికట్టేందుకు ఎలా దోహదపడుతుందో ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు చెందిన సీనియర్ అధికారులు కూడా ఈ వర్క్‌షాప్‌లో ప్రసంగించారు. ఏఎన్‌యూ జర్నలిజం విభాగ ప్రొఫెసర్ డాక్టర్ జి.అనిత, జర్నలిజంలో సమర్థవంతమైన సమాచార మార్పిడి మరియు నైతిక విలువలపై మాట్లాడగా, సీనియర్ కరస్పాండెంట్ సాంబశివరావు, బాపట్లలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఉన్న అనువైన పత్రికపరమైన అంశాలపై ఈ మీడియా అవగాహన కార్యశాలలో ప్రజెంటేషన్ ద్వారా విలేకరులకు వివరించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కె.శివకృష్ణ కూడా ఈ వార్తాలాప్‌లో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విలేకరులు తమ అభిప్రాయాలను పంచుకున్న పరస్పర చర్చా కార్యక్రమంతో ఈ కార్యశాల ముగిసింది.

# సంపాదకీయం

## మోదీ ఘటనా ఘటన సమర్థత ఏమైంది?

జూలై 20న దేశ రాజధానిలో విద్యార్థులపై పోలీసులు రకరకాల ఆయుధాలతో జరిపిన దాడులు సృష్టించిన గాయాల నుంచి చాలా మంది కోలుకునే ఉంటారు. అయితే అప్పటి నుంచీ పార్లమెంటు సమావేశాలు మాత్రం దాదాపు స్తంభించిపోయాయి. విద్యార్థులపై పోలీసు దాడులకు ఆదేశాలు ఎవరు జారీ చేశారో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా వచ్చి చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేయడంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ వర్షాకాల సమావేశాల్లో సజావుగా జరగడమే లేదు. ఒకవైపు దేశ రాజధానిలో గత కొద్ది రోజులుగా ఎడతెరపి లేని వర్షాలు ప్రజాజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తుండగా మరో వైపు పార్లమెంటులో నినాదాలు రాజకీయ వాతావరణాన్ని స్తంభింపచేస్తున్నాయి. 'పేపర్ చోర్, గద్దీ ఛోడ్' అని నిన్నటివరకూ నినదించిన ప్రతిపక్షాలు ఇప్పుడు 'అమిత్ షా జవాబ్ దో, చందాచోర్, గద్దీ ఛోడ్' అని అని నినాదాలు చేస్తున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే అధికార పార్టీ సభ్యులు కూడా మంగళవారం మకరద్వారం వద్ద ప్రతిపక్షాలను నిలదీస్తూ 'రాహుల్ గాంధీ జవాబ్ దో..' అని నినాదాలు చేశారు. ఇండియా కూటమి భాగస్వామి జార్ఖండ్ ముక్తి మోర్చా అధికారంలో ఉన్న జార్ఖండ్‌లో విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీతో అధికార పార్టీ సభ్యులకు అవకాశం లభించింది. నినాదాలు చేస్తున్న పాలక, ప్రతిపక్ష సభ్యుల మధ్య పార్లమెంటు భద్రతా సిబ్బంది గోడలా నిలుచోవలసి వచ్చింది. ఈ రణగొణ ధ్వనుల మధ్య కాక్రోచ్ జనతా పార్టీకి సంబంధించిన వార్తలు కూడా కొట్టుకుపోయినట్లు కనిపిస్తోంది. వర్షాకాల సమావేశాల్లో ఏవో అద్భుతాలు జరుగుతాయనుకున్నవారు, మోదీ సర్కార్ అనుకున్న విధంగా డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఎఫ్‌సీఆర్ఐ బిల్లు, వికసిత్ భారత్ శిక్షా అనుసంధాన్ బిల్లు మొదలైన వాటిని ఆమోదం పొందేలా చేయగలుగుతుందని భావించినవారు ఇప్పుడు నిరాశ చెందే ఉంటారు. ఈ బిల్లులను ఆమోదింపచేసేందుకు నరేంద్రమోదీ టీమ్ రంగం సిద్ధం చేసింది. బెంగాల్‌లో విజయం తర్వాత రెచ్చిపోయిన ఉత్సాహంతో తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20 మంది ఎంపీలను చీల్చి ఒక అనామక పార్టీలో చేరేలా చేశారు. ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన ఎంపీలను తమ వైపుకు లాగారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులను బీజేపీ వైపునకు తిప్పుకున్నారు. తమిళనాడులో విజయ్ పార్టీకి కాంగ్రెస్ మద్దతునిచ్చిన తర్వాత ఇండియా కూటమినుంచి వైదొలగిన డీఎంకేతో బేరసారాలు ఆడారు. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీతో కూడా మంతనాలు జరిపారు. ఏ పార్టీనైనా ఎప్పుడైనా చీల్చగల, ఎవరినైనా దెబ్బతీయగల నరేంద్రమోదీ ఏదైనా సాధించగలరని ఆయన మద్దతుదారులు ఉప్పొంగిపోయారు. మోదీకి దాసోహమై, ఆయన చర్యలకు భయభ్రాంతులై ఉన్న అనేక రాజకీయ పార్టీలు ఈ దేశంలో ఇక ఆయనకు తిరుగులేదని, ఆయన అడుగుజాడలను అనుసరించడం మినహా చేయగలిగేదేమీ లేదనే నిర్ధారణకు వచ్చారు. నిజానికి గత రెండేళ్ల నుంచీ అంతర్జాతీయంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చర్యలు విదేశీ విధానం విషయంలో మోదీని ఆత్మరక్షణలో పడవేస్తున్నాయి. గత రెండు నెలలుగా దేశ వ్యవహారాలలో సంభవించిన అనేక పరిణామాలు ఆయన కల్పించిన భయోపేత వాతావరణాన్ని తుత్తునియలు చేశాయి. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం, విద్యార్థుల ఆందోళన, పిల్లలు మోదీని అవహేళన చేయడం, ఆయన ప్రతి చర్యనూ ప్రశ్నించడం మోదీ అజేయశక్తిని మొట్టమొదటసారి దెబ్బతీసింది. ఈ ఆందోళన ఫలితంగా కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి రావడం దేన్నైనా లెక్క చేయని తత్వాన్ని మార్చుకునేలా చేసింది. ఢిల్లీలో విద్యార్థుల నిరసన దేశ వ్యాప్తంగా అనేక నగరాల్లో ప్రకంపనలు సృష్టించడంతో బీజేపీ, సంఘ్‌ను పునరాలోచనలో పడేలా చేశాయనడంలో సందేహం లేదు. రైతు ఉద్యమం మాదిరే ఈ ఉద్యమాన్ని కూడా అణిచివేస్తే సద్దుమణిగి పోతుందనుకున్నవారు కింకర్తవ్య విమూఢులయ్యారు. పరాన్న జీవులు, బొద్దింకలు అని విమర్శించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి విద్యార్థుల కేసులు వినడం ప్రారంభించారు. తొలుత అతుల్ లిమాయే వంటి ఆర్‌ఎస్‌ఎస్ నేతలు విద్యార్థుల ఆందోళనను దేశద్రోహం క్రింద అభివర్ణించినా ఆ తర్వాత మోహన్ భాగవత్ ఆలస్యంగానైనా స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని సరిగా అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు. 'పక్షులకు కూడా పాడిచే హక్కు ఉంది' అని ఆయన తాజాగా ప్రకటించారు. 'మనం వారి మాట వినాలి. వారితో మనం మాట్లాడలేక పోయాం. అందుకే వారు నిరసన తెలిపారు.' అని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా యువతను మెప్పించే విధంగా ఇన్‌స్టాగ్రామ్‌లు, రీల్స్ చేయడం మొదలుపెట్టారు. మంత్రులు సైతం విద్యార్థుల పరిభాషలో డెలులూ, ఫోమో అంటూ మాట్లాడసాగారు. ఈ నెల 8న ఢిల్లీ ఐఐటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న ప్రధానమంత్రి ఆలోచన లేకుండా తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించాలని, నిజమైన పరిష్కారాల కోసం ధైర్యం ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చేసింది అదే కదా! వారే కనుక ప్రశ్నించే ధైర్యం చేయకపోతే ప్రశ్న పత్రాల లీక్‌పై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెట్టేందుకు ఆగమేఘాలపై బిల్లును ప్రవేశపెట్టేవారే కాదు. ఈ నెలరోజుల సమావేశాల్లో పార్లమెంటులో చెప్పుకోదగినదేమైనా ఉన్నదంటే ఈ బిల్లు ఆమోదం పొందడం మాత్రమే.

# ఘనంగా ఏఎంసీ ఛైర్మన్ ముద్రగడ రమేష్ జన్మదిన వేడుకలు





**కరప, (రాజధాని వార్తలు):** మార్కెట్ యార్డ్ ఛైర్మన్, జనసేన పార్టీ నాయకుడు ముద్రగడ రమేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ఉదయం 9 గంటలకు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఘనంగా జరిగాయి. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే తనయుడు పంతం సందీప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ముద్రగడ రమేష్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పలువురు నాయకులు ఆయనను గజమాలతో సత్కరించి ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ కరప మండల అధ్యక్షుడు బందారు మురళీ తదితరుల పర్యవేక్షణలో వేడుకలను వైభవంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం కూనపరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కరప హైస్కూల్ సెంటర్‌లోని దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో కరప మండల యువకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు ముద్రగడ రమేష్‌తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముద్రగడ రమేష్ నిరంతరం ప్రజా సేవలో ఉంటూ కరప మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీ సభ్యత్వాల నమోదుతో పాటు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. భగవంతుని ఆశీస్సులతో ముద్రగడ రమేష్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ప్రజాసేవలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొడ్డటిపాలెం జనసేన పార్టీ అధ్యక్షుడు వీరం రెడ్డి ముత్యాలరావు, పెనుగుదురు నీటి సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి గోవిందరాజులు, పెనుగుదురు జనసేన పార్టీ అధ్యక్షుడు గంటా నానిబాబు, గొర్రిపూడి నీటి సంఘం అధ్య క్షుడు జోకా అప్పలరాజు, అరట్లకట్ట జనసేన పార్టీ అధ్యక్షుడు బత్తుల సతీష్, కరప సొసైటీ చైర్మన్ సైనవరపు భవానీ శంకర్, జెడ్.భావారం జనసేన పార్టీ అధ్యక్షుడు గుణ్ణం ఉదయశంకర్‌తో పాటు వివిధ గ్రామాల జనసేన పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారి ఆదాయం రూ. 6.57 లక్షలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట భీమవరంలోని కాకినాడ రోడ్డులో వేంచేసి యున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ 47 రోజుల హుండీల ఆధాయం రూ. 6,57, 420 లు వచ్చింది. ఆలయ హుండీల ఆధాయాన్ని మం గళవారం కాకినాడ ఎండోమెంట్ తనిఖీ అధికారి వడ్డీ ఫణీంద్ర కుమార్, కాకినాడ శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం అధికారి ఎంఎం వీరభద్రరావు ల పర్యవేక్షణలో అర్చక ఆసాది, సిబ్బంది, భక్తులు సమక్షంలో ఆలయ ప్రాంగణంలో తెరిచి లెక్కిం చారు. జూన్ 24వ తేదీ నుంచి ఆగస్టు 11వ తేదీ వరకు గల 47 రోజులకు రూ. 6,57,420 లు నగదు రూపంలో వచ్చినట్టు ఆలయ సింగల్ ట్రస్టీ బిక్కిన వెంకట రాయ చౌదరి చెప్పారు. కాగా ఈ ఆధాయ లెక్కింపు కార్యక్రమంలో వేట్లపాలెం కోదండ రామ భజన సేవ సభ్యులు, సిబ్బంది బిక్కిన నాని, టి వీర్రాజు, ఇందు వి అనిల్, విశ్రాంత కార్యనిర్వాహణాధికారి పివిఎస్ రాజు పాల్గొని సేవలు అందించారు.

# ప్రజా సేవలను ప్రైవేటుపరం చేస్తే సహించేది లేదు

## - కూటమి ప్రభుత్వంపై వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి ధ్వజం



**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** విజనరీ ముఖ్యమంత్రి అంటూ ప్రచారం చేసుకున్న చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మెల్ల మెల్లగా సామాజిక బాధ్యతల నుంచి తప్పుకుంటోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి ఆరోపించారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. విద్య, వైద్యం, తాగు నీరు, రవాణా వంటి ప్రజలకు అత్యవసరమైన సేవలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించి, ప్రజల నుంచి యూజర్ ఛార్జీలు వసూలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని నాగమణి ఆరోపించారు. మొత్తం 16 రకాల సేవలను ప్రైవేటుపరం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, దీనికి సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారని ఆమె పేర్కొన్నారు. పీపీపీ విధానంలో వ్యవసాయ మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ, పారిశ్రామిక మౌలిక వసతులు, నీటిపారుదల, ప్రజా మార్కెట్లు, ప్రభుత్వ భవనాలు, వినోదం-పర్యాటకం, థీమ్ పార్కులు, రహదారులు, అంతర్గత జల రవాణా, టౌన్‌షిప్‌ల అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, టెలికమ్యూనికేషన్ వంటి కీలక రంగాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని విమర్శించారు. ఇది ప్రజలపై భారం మోపడంతో పాటు, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజాధనాన్ని దోచిపెట్టే రాజకీయ కుట్రగా నాగమణి అభివర్ణించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు కనీస అవసరాలను కూడా ప్రజలకు అందించలేకపోవడం దారుణమన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో పం చభూతాలను కూడా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే పరిస్థితి వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు కొన్ని సందర్భాల్లో ప్రైవేట్ భాగస్వామ్యంతో కీలక ప్రాజెక్టులు చేపట్టడం సాధారణమేనని, అయితే ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న పీపీపీ విధానం మాత్రం ప్రైవేట్ సంస్థలకు లాభాలు చేకూర్చి, ఆ భారాన్ని ప్రజలపై మోపేలా ఉందని ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్వహణకు ప్రైవేట్ సంస్థలకు వడ్డీలేని రుణాలు అందించేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించడం విడ్డూరంగా ఉందన్నారు. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పేరుతో కొత్త పథకాన్ని తీసుకొచ్చి, ప్రజాధనాన్ని ప్రైవేట్ సంస్థలకు మళ్లించే ప్రయత్నం జరుగుతోందని నాగమణి విమర్శించారు. మరోవైపు యూజర్ ఛార్జీలను తరచూ సవరించుకునే అవకా శం ప్రైవేట్ సంస్థలకు కల్పించడం ద్వారా ప్రజలపై మరింత ఆర్థిక భారం పడే ప్రమాదం ఉందన్నారు. అధికారంలోకి రావడానికి అమలు చేయలేని హామీలను ఇచ్చిన చంద్రబాబు, ఇప్పుడు వాటి భారాన్ని ప్రజలపై మోపుతున్నారని నాగమణి మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రుల పదవులను కూడా పీపీపీ విధానంలో ఎన్నుకుంటే సరిపోతుందని ప్రజలు భావిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రభుత్వం ఆలోచించుకోవాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. 'సంపద సృష్టి' అంటే ప్రజలు ఏదో అనుకుంటే, తమపై భారం మోపడమేనా అని ప్రజలు ఆశ్చర్యపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే విద్య, వైద్యం, ఆస్పత్రులు, ప్రభుత్వ ఆస్తులు, దేవాలయ భూములను అమ్మేశారని, రాజధాని నిర్మాణం పేరుతో రైతుల భూములను తీసుకున్నారని ఆరోపించారు. ఇక మిగిలింది ప్రజలను కూడా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడమేనా అంటూ నాగమణి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

# వర్గీకరణ వ్యతిరేక ఉద్యమంలో అసువులు బాసిన మాల వీరులకు ఘన నివాళి



**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడి ఆశువులు బాసిన మాల మృత వీరులుకు మాల మహానాడు ఘనంగా నివాళులర్పించింది. మాల మహానాడు నాయకులు జల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం అమలాపురం గడియార స్తంభం సెంటర్లో నాయకులు నివాళులర్పించారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన వీరులు పాణంగి శేషయ్య, గోపతోటి నారాయణ, మెండి సత్యరామ్, మెట్టి సత్యనారాయణ (రెడ్డి) లకు మాతా రామబాయి అంబేద్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ & మానిటరీ సభ్యురాలు పుణ్యమంతుల రజిని, దళిత నాయకులు, మాల మహానాడు జేఏసీ సభ్యులు, మాతా రామబాయి అంబేద్కర్ ఫౌండేషన్ సభ్యులు నివాళులర్పించారు. అనంతరం అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌నందు సీఐ వీరబాబుకు అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.

# ఆకర్షణీయంగా "చీర - సారె" ఉత్సవం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట భీమేశ్వరాలయంలో బాల త్రిపుర సుందరి అమ్మవారికి తోబుట్టువులు అయిన శ్రీ నూకాంభికా అమ్మవారి ఆలయం నుంచి మంగళవారం "చీర - సారె" సమర్పణ కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు. పెద్దా పురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు ముందుగా సామర్లకోట స్టేషన్ సెంటర్లో వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భీమేశ్వర స్వామి ఆలయ ఈవో బళ్ల నీలకంఠం, ఆలయ ఛైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో మహిళలు భక్తులు పెద్ద ఎత్తున "చీర - సారె" సమర్పణ వేడుకల్లో పాల్గొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. కోలాట బృందాలతో శ్రీ నూకాలమ్మ ఆలయం నుండి భీమేశ్వర స్వామి ఆలయం వరకు "చీర– సారె"ను భారీ సంఖ్యలో మహిళా భక్తులతో ఊరేగింపుగా వెళ్ళి బాలా త్రిపుర సుందరి అమ్మ వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వందలాది మంది మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై బీజేపీ కసరత్తు ప్రారంభం





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై బిజెపి పార్టీ కసరత్తు ప్రారంభించింది. దానిలో భాగంగా మంగళవారం సామర్లకోట లైన్స్ క్లబ్‌లో భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలనా సమావేశం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా అధ్యక్షతన నిర్వహించారు. దీనిలో బొమ్ముల దత్తు, కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, ఇన్చార్జి ఆకుల శ్రీధర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో సంస్థాగత ఎన్నికల్లో పోటీ చేయ తలచిన ఆశావాహుల వివరాలు పరిశీలన, ఎన్నికలను ఏ విధంగా ఎదుర్కోవాలి, దానికి అవసరమైన ప్రణాళికల వ్యూహం, ప్రచార కార్యక్రమాల తీరుతెన్నులు వంటి అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా బీజేపీ జిల్లా ఎన్నికల కమిటీ సభ్యులు మట్టా మంగరాజు, రంభాల వెంకటేశ్వరరావు, దాట్ల సూర్యనారాయణ రాజు, ప పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ కుండల సాయి కుమార్ యాదవ్, జిల్లా జనరల్ సెక్రటరీ డా.గొరకపూడి చిన్నయ్య దొర, సీనియర్ నాయకులు సుంకవల్లి బాపిరాజు, సామర్లకోట మండల ఇంచార్జ్, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ దుర్గా మోహన్‌రావు, పట్టణ అధ్యక్షులు పుప్పాల నాగ గోవిందు, ప్రధాన కార్యదర్శి జానీ మోజస్, మండల పదాధికారులు, భారతీ య జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రామా చేయడం సిగ్గుగా అనిపించలేదా? త్రిష పోస్ట్ ఎవరిని ఉద్దేశించి?



ప్రముఖ కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. ఇండస్ట్రీకి వచ్చి దాదాపు రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా.. ఇప్పటికీ స్టార్ హీరోయిన్గా అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. ఒకవైపు వరుస సినిమాలలో అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిన ఈమె..మరొకవైపు తమిళనాడు రాజకీయాలలో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటూ వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. ఇక అందులో భాగంగానే తాజాగా ఈమె డ్రామా చేయడం సిగ్గుగా అనిపించలేదా? అంటూ ఇన్స్టా స్టోరీలో పెట్టిన పోస్ట్ తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే ఇది ఎవరిని ఉద్దేశించి చేసిందో తెలియదు కానీ.. నెటిజన్స్ మాత్రం దీనిపై సోషల్ మీడియాలో తెగ చర్చించుకుంటున్నారు. విషయంలోకి వెళ్తే.. ప్రముఖ కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తర్వాత త్రిష రాజకీయాల్లో తరచూ ఏదో ఒక అంశంతో వార్తల్లో నిలుస్తోంది. పైగా కొంతమంది రాజకీయ ప్రముఖులు డైరెక్ట్గానే త్రిష పేరును ప్రస్తావిస్తూ.. డబుల్ మీనింగ్ డైలాగులతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్గా మారుతున్నారు.. సడన్గా త్రిష ఇప్పుడు తన అధికారిక ఇంస్టాగ్రామ్ స్టోరీలో ఒక కొటేషన్ పంచుకుంది. "ఈ వయసులో అనవసరమైన డ్రామాలు చేయడం సిగ్గుచేటు.. వెళ్లి పని చేసుకొని కొంత డబ్బు సంపాదించండి.. ప్రశాంతంగా జీవించండి". అనే అర్థం వచ్చేలా ఒక పోస్ట్ పెట్టింది. దీంతో అసలు త్రిష ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసింది? అనే చర్చ మొదలయ్యింది. అంతేకాదు మరొక పోస్టులో.." ఒకప్పుడు మనం ప్రార్థించిన జీవితం ఇప్పుడు మనకు లభించడం ఎంతటి అదృష్టం" అంటూ మరో కొటేషన్ కూడా షేర్ చేసింది. అయితే ఇందులో త్రిష ఎవరిని ఉద్దేశించి ఈ పోస్ట్ పెట్టింది అనే విషయాన్ని నేరుగా ప్రస్తావించలేదు. దీంతో ఈమె వ్యాఖ్యలు ఏ వివాదానికి సంబంధించినవి.. ఎవరికి కౌంటర్గా పెట్టారో అధికారికంగా స్పష్టత లేకపోవడంతో నెటిజన్స్ పలువురి పేర్లను తెరపైకి తీసుకొస్తున్నారు. ఇకపోతే విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుంచి త్రిష పేరు ఆయనతో ముడి పెడుతూ సోషల్ మీడియాలో అనేక ప్రచారాలు సాగుతున్నాయి. ఇటీవల ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలు కూడా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అటు విజయ్ భార్య సంగీతా త్రిష పేరును ప్రస్తావించకుండా తన భర్త ఒక సినీ నటితో ఉంటున్నాడని చెబుతూ గత ఏడాది చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో విడాకులు కూడా కోరింది.. కానీ ఇటీవల వీడియో కాల్లో విచారణకు హాజరైన ఈమె.. తన విడాకుల పిటిషన్ను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అటు ప్రముఖ రాజకీయ నేత ఉదయనిధి కావేరి జలాల ప్రసంగంలో కార్యకర్తలు చేసిన కామెంట్లకు సపోర్టుగా త్రిషను డబుల్ మీనింగ్ డైలాగ్లతో ప్రస్తావిస్తూ రెచ్చిపోయారు. ఇప్పుడు త్రిష ఇలాంటి పోస్ట్ పెట్టింది. ఇక ఈమె పెట్టిన పోస్ట్ను బట్టి చూస్తే ఉదయనిధిని ఉద్దేశించి త్రిష ఈ కామెంట్ పెట్టిందా అనే అనుమానాలు కూడా సోషల్ మీడియా వేదికగా వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా త్రిష ఎవరిని ఉద్దేశించి ఈ పోస్ట్ పెట్టిందో తెలియదు కానీ నెటిజన్స్ మాత్రం ఇటీవల త్రిషను టార్గెట్గా చేసి కామెంట్లు చేసిన వారందరి పేర్లను తెరపైకి తీసుకొస్తున్నారు.

# ఇండస్ట్రీలో మరో కొత్త సెంటిమెంట్... ఆ హీరోయిన్ ఏడిస్తే బ్లాక్‌బస్టర్ గ్యారెంటీ!



టాలీవుడ్ లో సెంటిమెంట్లు కొత్త విషయం కాదు. ఒక హీరోకు ఓ ప్రత్యేకమైన రిలీజ్ డేట్ కలిసొస్తుందని, ఒక డైరెక్టర్కు ఫ్యామిలీ ఎమోషన్స్ బాగా వర్కౌట్ అవుతాయని, ఒక మ్యూజిక్ డైరెక్టర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్తుందని తరచూ వినిపిస్తూనే ఉంటుంది. అయితే ఇప్పుడు మరో కొత్త సెంటిమెంట్ ఇండస్ట్రీలో డిస్కషన్‌కు దారి తీస్తోంది. అది హీరోయిన్ మమిత బైజు చుట్టూ తిరుగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతల్లో ఒకరైన రవి శంకర్ చేసిన కామెంట్స్ ఈ డిస్కషన్‌కు కారణమయ్యాయి. మమిత ఏ సినిమాలో ఏడ్చినా ఆమెతో పాటు ఆడియన్స్ కూడా ఎమోషనల్ అవుతారని, ఆ కనెక్షన్ సినిమాను బ్లాక్‌బస్టర్ దిశగా తీసుకెళ్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాదు, విశ్వనాథ్ & సన్స్ ట్రైలర్‌లో ఆమె సూర్యను కూడా ఏడిపించే ఎమోషనల్ సీన్స్ కనిపిస్తున్నాయని, అందుకే ఈ సినిమా డబుల్ బ్లాక్‌బస్టర్ అవుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఈ కామెంట్స్ కేవలం ఒక నిర్మాత ప్రశంసలుగా మాత్రమే కాకుండా, ఒక హీరోయిన్‌కు ఏర్పడుతున్న ఎమోషనల్ ఇమేజ్‌గా కూడా చూడొచ్చు. సాధారణంగా హీరోల చుట్టూ ఏర్పడే హిట్ సెంటిమెంట్లు ఇప్పుడు ఒక హీరోయిన్ యాక్టింగ్ చుట్టూ ఏర్పడటం ఆసక్తికర పరిణామంగా మారింది. మమిత బైజు అనగానే ఆడియన్స్‌కు గుర్తొచ్చేది ఆమె నేచురల్ యాక్టింగ్. ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్‌లో ఆమె ఎక్స్‌ప్రెషన్స్ ఆడియన్స్‌ను కట్టిపడేస్తాయనే అభిప్రాయం ముందు నుంచే ఉంది. ప్రేమలు సినిమా తర్వాత ఆమెకు వచ్చిన గుర్తింపు కేవలం యూత్ ఫాలోయింగ్‌కే పరిమితం కాలేదు, నటిగా కూడా ఆమెపై అంచనాలు పెరిగాయి. ఇప్పుడు విశ్వనాథ్ & సన్స్‌లో ఆమె చేస్తున్న ఎమోషనల్ క్యారెక్టర్ ఆ అంచనాలను మరింత పెంచుతోంది. సినీ ఇండస్ట్రీలో ఇలాంటి సెంటిమెంట్లు చాలా సార్లు ఒక సినిమా రిలీజ్‌కు ముందే పుడతాయి. ఒక ట్రైలర్, ఒక సీన్ లేదా ఒక పెర్ఫార్మెన్స్ చుట్టూ పాజిటివ్ టాక్ ఏర్పడితే అది ఆడియన్స్ అంచనాలను ప్రభావితం చేస్తుంది. అదే ఇప్పుడు మమిత విషయంలో జరుగుతోందనే విశ్లేషణ వినిపిస్తోంది. వాస్తవానికి బాక్సాఫీస్ రిజల్ట్‌ను సెంటిమెంట్లు డిసైడ్ చేయలేకపోయినా, ప్రేక్షకుల్లో ఒక ప్రత్యేకమైన అంచనాను మాత్రం క్రియేట్ చేస్తాయి. ఆ అంచనాలను మమిత తన యాక్టింగ్‌తో అందుకుంటుందా లేదా అనేది ఆగస్టు 14న రిలీజ్ కానున్న విడుదల కానున్న విశ్వనాథ్ & సన్స్ సినిమాతో తేలనుంది.

# నా కోసం ఒక్కరైనా లేరా?" - అందరూ ఆమె కోసమేనా? రాశీ సింగ్ మాటలు వైరల్



కామెడీ కింగ్ అల్లరి నరేష్ తనదైన శైలిలో నవ్వులు పూయించేందుకు 'రంభ ఊర్వశి మేనక' చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో ఫాంటసీ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్ ఇటీవలే గ్రాండ్‌గా జరిగింది. ఈ వేడుకలో హీరోయిన్ రాశీ సింగ్ చేసిన సరదా కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఆ ముచ్చట్లతో పాటు సినిమా విశేషాలేంటో చూద్దాం. టీజర్ విడుదల కార్యక్రమంలో హీరోయిన్ రాశీ సింగ్ స్టేజ్‌పై మాట్లాడుతూ అందరి దృష్టినీ ఆకర్షించారు. "అందరికీ విష్ణుప్రియే కావాలా? నేను వద్దంటే సరిపోతుందా?" అంటూ సరదాగా కామెంట్ చేశారు. దానికి యాంకర్ స్పందిస్తూ "మా ఆడియన్స్‌కి మీరు కూడా కావాలి" అని అనగానే, ప్రేక్షకులు కూడా ఒకేసారి "కావాలి" అంటూ అరిచారు. ఇక దాంతో రాశీ సింగ్ నవ్వుతూ ఊరికే సరదాకి అన్నానని చెప్తూ నరేష్‌తో పనిచేయడం గొప్ప అనుభవమని పేర్కొన్నారు. కొన్నాళ్లుగా వైవిధ్యమైన తీవ్రమైన పాత్రలు చేస్తూ వచ్చిన అల్లరి నరేష్, మళ్లీ తను బాగా నవ్వించే అవుట్ అండ్ అవుట్ కామెడీ జోనర్‌లోకి రీ-ఎంట్రీ ఇస్తున్నారు. ఇక అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్లపై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాలో నరేష్ సరసన సురభి కథానాయికగా నటించగా, టీజర్ చూస్తుంటే థియేటర్లలో నవ్వుల పంట పండటం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సినిమా కథంతా ఒక మ్యాజిక్ బుక్, ముగ్గు చుట్టూ తిరుగుతుంది. పుస్తకంలోని ముగ్గు సరైన పద్ధతిలో వేస్తే స్వర్గం నుంచి రంభ, ఊర్వశి, మేనకలు భూమిపైకి వస్తారని నరేష్ తండ్రి చెప్తాడు. ఇక దాంతో హీరో పెద్ద స్టార్ కావాలనే ఆశతో 15 ఏళ్లపాటు పూజలు చేస్తూ ఆ ముగ్గు వేస్తుంటాడు. ఈ రచ్చతో ఇంద్రలోకంలో ఇంద్రుడికి తీవ్ర ఆగ్రహం వస్తుంది. అనుకోకుండా ఇంద్రుడికి తెలియకుండా రంభ, ఊర్వశి, మేనకలు భూలోకానికి వచ్చేస్తారు. ఆ తర్వాత జరిగే పరిణామాలే అసలు కథ. ఈ సినిమాలో దేవకన్యల పాత్రల్లో సోషల్ మీడియా బ్యూటీ విష్ణుప్రియ, గ్లామరస్ నటి రాశీ సింగ్ కనిపించి పిచ్చెక్కించారు. ఇక నిజంగానే రంభ, ఊర్వశి, మేనకలు అంటే ఇంత అందంగా ఉంటారా అనిపించేలా వారు స్క్రీన్‌పై మెరిశారు. చేతన్ భగత్ అందించిన సంగీ తం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. 'క్యూట్ అండ్ కాస్మిక్ కామెడీ' అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్ సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతోంది. ఇక టీజర్‌తోనే మంచి బజ్ తెచ్చుకున్న ఈ చిత్రం, బాక్సాఫీస్ వద్ద అల్లరి నరేష్ మార్క్ వినోదాన్ని అందించి ప్రేక్షకులను ఏ స్థాయిలో మెప్పిస్తుందో వేచి చూడాలి.

# జ్యోతిక లాంటి అదృష్టం అందరికీ దక్కదు : నాగవంశీ



సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ మళ్ళీ సినిమాల స్పీడ్ పెంచారు. అలాగే సక్సెస్ ట్రాక్‌లో కొనసాగేందుకు గట్టిగానే ప్రయత్నం చేస్తున్నారు. సినిమా ప్రమోషన్స్‌లో గానీ, ఈవెంట్స్‌లో గానీ ఆయన మాట్లాడే మాటలు ఎప్పుడూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతుంటాయి. ఇక లేటెస్ట్ జరిగిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' మూవీ ఈవెంట్‌లో కూడా ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఈవెంట్‌కు హీరో సూర్యతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. వేడుకలో యాంకర్ సుమ.. "ఒక ఫ్యామిలీ హ్యాపీగా ఉండాలంటే డబ్బు ముఖ్యమా లేక వాళ్ళతో గడిపే సమయం ముఖ్యమా?" అని అడిగిన ప్రశ్నకు నాగవంశీ తనదైన శైలిలో ఫన్నీగా సమాధానమిచ్చారు. సినిమా ఇండస్ట్రీలో ఉన్నవాళ్ళు ఫ్యామిలీకి టైమ్ ఇవ్వడం చాలా కష్టమని, డబ్బులైనా ఇస్తాం కానీ టైమ్ ఇవ్వలేమని ఆయన చెప్పడం హైలెట్ అయ్యింది. అయితే సుమ వెంటనే పక్కనే ఉన్న సూర్యను చూపిస్తూ.. ఆయన తన భార్యకు ఎంత టైమ్ ఇస్తున్నారో చూడండి అని కౌంటర్ వేశారు. దానికి నాగవంశీ స్పందిస్తూ సూర్య, జ్యోతికల జంట గురించి ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. సూర్యలాంటి కేరింగ్ హస్బెండ్ దొరకాలని ఇండియాలో ఉన్న అమ్మాయిలందరూ కోరుకుంటారని, కానీ అలాంటి అదృష్టం జ్యోతిక గారికి మాత్రమే దక్కిందని ఆయన అన్నారు. సూర్య, జ్యోతికల మధ్య ఉన్న అన్యోన్యతను, వాళ్ళ బంధాన్ని ఉద్దేశించి నాగవంశీ చేసిన ఈ కామెంట్స్ అక్కడున్న వారందరినీ ఆకట్టుకున్నాయి. సూర్య తన ఫ్యామిలీకి ఎంత ఇంపార్టెన్స్ ఇస్తారో, ముఖ్యంగా జ్యోతిక పట్ల ఆయన చూపించే ప్రేమ గురించి ఇండస్ట్రీలో అందరికీ తెలిసిందే. నాగవంశీ ఆ విషయాన్నే సరదాగా ప్రస్తావించడం ఈవెంట్‌కే హైలైట్‌గా నిలిచింది. నాగవంశీ ఎప్పుడూ తన సినిమాల గురించి చాలా కాన్ఫిడెంట్‌గా మాట్లాడుతుంటారు. 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఈవెంట్‌లో కూడా ఆయన మూవీ సక్సెస్ మీద అంతే నమ్మకంతో కనిపించారు. ఆయన మాటలు, పంచుకున్న ఫన్నీ ఇన్సిడెంట్స్ ఈవెంట్‌కు వచ్చిన ప్రేక్షకులను బాగా ఎంటర్టైన్ చేశాయి. ప్రస్తుతం నాగవంశీ చేసిన ఈ కామెంట్స్‌కి సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. సూర్య ఫ్యాన్స్ ఈ వీడియోలను తెగ షేర్ చేస్తూ తమ హీరో కేరింగ్ నేచర్ గురించి కామెంట్స్ పెడుతున్నారు. ఇక సినిమా విషయానికి వస్తే ఈ సినిమాలో సూర్య క్యారెక్టర్ డిఫరెంట్ షేడ్స్‌లో ఉండనుందని ట్రైలర్ ద్వారా ఓ క్లారిటీ వచ్చేసింది. దర్శకుడు వెంకీ అట్లూరి కూడా చాలా కాన్ఫిడెంట్‌గా కనిపిస్తున్నాడు. ఇదివరకే సితార బ్యానర్‌కు వెంకీ సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో మంచి లాభాలను అందించాడు. ఇక ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# తల్లి-బిడ్డల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

## - 11 నూతన తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ (102) వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** తల్లి-బిడ్డల ఆరోగ్యం, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి అన్నారు. గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల సురక్షిత ప్రయాణం కోసం అత్యాధునిక సదుపాయాలతో రూపొందించిన 11 నూతన '102 తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను మంగళవారం కలెక్టరేట్ పోర్టికో వద్ద ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలు, నవజాత శిశువులను ఆసుపత్రి నుంచి సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చేందుకు 'తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవల ద్వారా ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు చెందిన తల్లులు, శిశువులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. తల్లి-బిడ్డల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నూతన వాహనాల్లో ఎయిర్‌బ్యాగులు, సీట్‌బెల్టులు తదితర అధునాతన భద్రతా ఫీచర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రయాణ సమయంలో తల్లితో పాటు ఇద్దరు సహాయకులు లేదా కుటుంబ సభ్యులు కూడా ఈ వాహనంలో ప్రయాణించే అవకాశం ఉంటుందని వెల్లడించారు. అధిక ప్రమాదం ఉన్న గర్భిణులు, తీవ్ర రక్తహీనతతో రక్తమార్పిడి అవసరమైన వారికి ప్రత్యేకంగా పికప్, డ్రాప్-బ్యాక్ సేవలను కూడా అందుబాటులో ఉంచినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జీవనరాణి కలెక్టర్‌కు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో నమోదవుతున్న ప్రసవాల సంఖ్య ఆధారంగా మొత్తం 500 'తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను కేటాయించగా, విజయనగరం జిల్లాకు కొత్తగా 11 వాహనాలు మంజూరయ్యాయి. వీటిలో 8 వాహనాలను విజయనగరంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి, 2 వాహనాలను ఏరియా ఆసుపత్రులకు, 1 వాహనాన్ని బొబ్బిలి సామాజిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించారు. కాగా, జిల్లాలో ఇప్పటికే 22 తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు అందుబాటులో ఉన్నాయి. తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను పొందేందుకు 24 గంటలూ పనిచేసే 102 లేదా 108 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చునని తెలిపారు. అవసరమైన సమయంలో గర్భిణులు, బాలింతలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వైద్యాధికారులు తెలిపారు. తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా రాష్ట్రంలో మాతా, శిశు మరణాలను గణనీయంగా తగ్గించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జీవనరాణి, డి.సి.హెచ్.ఎస్. డా. పద్మశ్రీ, జి.జి.హెచ్.సూపరింటెండెంటు డా. అల్లు పద్మజ, ఎన్.టి.ఆర్. ఆరోగ్య సేవల జిల్లా కన్వీనర్ డా.సాయిరాం, అదనపు డి.ఎం.అండ్.హెచ్.ఒ. డా.కె.రాణి, డిప్యూటి డి.ఎం.అండ్.హెచ్.ఒ. డా.సూర్యనారాయణ, డిప్యూటి హెచ్.ఇ.ఒ. చాముండేశ్వరి, ఎ.ఓ. వెంకటరాజు, వైద్యాధికారులు, ఐ.సి.డి.ఎస్. అధికారులు, 102/108 సేవల ప్రతినిధులు, ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆంజనేయుని సన్నిధిలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం




**విజయనగరం, (రాజధాని వార్తలు):** నాడు రామలక్ష్మణుల ప్రాణ రక్షణకై ద్రోణగిరి నుండి ఏకంగా సంజీవని పర్వతాన్నే అవలీలగా పెకిలించుకు వచ్చిన ఆపద్బాంధవుడు, భక్త సులభుడు అయిన ఆ వాయునందనుడి చల్లని నీడలో నేడు ఆర్తులకు ప్రాణదాతగా నిలిచే అద్భుత సేవా ఘట్టం ఆవిష్కృతమైంది. ఎన్.సి.ఎస్ రోడ్డులో అత్యంత వైభవంగా కొలువుదీరిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య సన్నిధానం వేదికగా, సామాన్య ప్రజానీకానికి 'సంజీవని' లాంటి ఉచిత వైద్య సేవలు అత్యంత విజయవంతంగా అందాయి. సకల భవరోగాలను హరించే ఆ అంజనీపుత్రుని కృపాకటాక్షాలతో, దేవాలయ కమిటీ సభ్యుల నిరంతర సేవా తత్పరత ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం ఒక మహత్కార్యంగా రూపుదిద్దుకుంది. ప్రముఖ కంటి వైద్యశాల 'శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి' వారి విశేష కృషితో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించి, పలువురికి కంటి పరీక్షలు చేశారు. ప్రసిద్ధ 'కాశ్వి హాస్పిటల్' వారి సౌజన్యంతో జనరల్ మెడిసిన్ (సాధారణ వ్యాధులు), మరియు ఎముకల సంబంధిత వ్యాధులకు చెందిన నిష్ణాతులైన వైద్య ప్రముఖులు ఈ శిబిరంలో తమ అమూల్యమైన సేవలను అందించారు. శిబిరానికి విచ్చేసిన రోగులను వైద్యులు అత్యంత సావధానంగా, ఓర్పుతో పరీక్షించారు. వారి ఆరోగ్య స్థితిగతులపై విశ్లేషణ చేసి, తగు వైద్య సలహాలు, మెరుగైన ఆరోగ్యానికి అవసరమైన అత్యుత్తమ సూచనలు అందించారు. కేవలం ఆధ్యాత్మిక చింతనకే పరిమితం కాకుండా, భగవంతుని సన్నిధిలో ఇలాంటి నిస్వార్థమైన, సేవా దృక్పథంతో కూడిన వైద్య సేవలు అందడం పట్ల భక్తులు, స్థానిక ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. "మానవ సేవే - మాధవ సేవ" అన్న నానుడిని ఈ కార్యక్రమం అక్షరాలా నిజం చేసిందని పలువురు కొనియాడారు.

# మక్కువ టిడీపి నాయకుడి నిర్వాకం

## - కలెక్టరేట్ పీజిఆర్ఎస్‌లో ఫిర్యాదు



**మక్కువ, (రాజధాని వార్తలు):** దొంగే దొంగ అంటూ గగ్గోలు అన్న చందంగా ప్రభుత్వ ఖాళీ స్థలాలను కబ్జా చేసి, యదేచ్ఛగా తిరిగి అమ్మేయడం, అధికారాన్ని అడ్డుపెట్టుకొని మక్కువలో ఇష్టారాజ్యంగా అక్రమ దందాలకు పాల్పడుతున్నాడంటూ మక్కువ టిడిపి నాయకుడు దాసరి కేశవపై జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మక్కువ గ్రామానికి చెందిన మావుడి అశ్వినిదత్ ఫిర్యాదు చేశాడు. దానికి సంబంధించిన వివరాలను మంగళవారం వెల్లడించాడు. మక్కువ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు దాసరి కేశవ కూరాకుల వీధిలో మేదరమెట్ట గడ్డ ఆక్రమించి భవంతి నిర్మాణం ఎలా చేపట్టాడని, గతంలో కాశీపట్నం రెవిన్యూలో డి.పట్టా, కొండ పోరంబోకులో కోళ్ల ఫారం నిర్మించి, అమ్మకాలు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించాడు. చెముడు రోడ్డులో ఆర్.అండ్.బి.శాఖ స్థలములో రెండు దుకాణాలు నిర్మించి అద్దెలు వసూలు చేసుకుంటున్నాడని ఆరోపించాడు. బైరిసాగరం చెరువు గట్టు ఆక్రమించి టీ హబ్ నిర్మించి, విక్రయించాడన్నారు. మక్కువ నుండి సాలూరు వెళ్లే రహదారి చెంత ఆర్ అండ్ బి స్థలములో దాబా అండ్ రెస్టారెంట్ నిర్మాణం చేపట్టి నిబంధనలు పాటించకపోవడం సరికాదన్నారు. వెంగళ రాయాసాగర్ కుడి ప్రధాన కాలువ పరిధిలోని 9ఎల్ కాలువ, ఉపకాలువలు, ఆక్రమించుకొని చట్ట విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమ కట్టడాలు నిర్మించడం అధికారులకు కనిపించడం లేదా అంటూ వాపోయాడు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను కబ్జా చేసి, అక్రమంగా కట్టడాలు నిర్మించి, తన స్వలాభాలకు వాడుకోవడం రాజకీయ నీచ చర్య అని, మక్కువ గ్రామ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, బైరి సాగరం చెరువుపై ఉన్న ఆక్రమణలన్నింటినీ, అధికారులు తొలగిస్తే, తాను నిర్మాణం చేపడుతున్న దుకాణాన్ని తొలగిస్తానని తెలిపాడు. అధికార పార్టీకి చెందిన వాడిగా మక్కువలో ప్రభుత్వ భూములు స్థలాలు కబ్జా చేసిన టిడిపి నాయకుడు దాసరి కేశవపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

# ప్రతి ఇంటిపైనా జాతీయ జెండా ఎగరవేయాలి

## - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపు



**విజయనగరం, (రాజధాని వార్తలు):** దేశం కోసం ప్రాణాలర్పించిన వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపైనా త్రివర్ణ పతాకాన్ని ఎగర వేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ...స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు, వ్యక్తులు ఎంతమందనేది తెలియకపోయినా, వారి అందరి ప్రాతినిధ్యానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాకాన్ని ప్రతి ఇంటిపై ఎగరేసి వారి త్యాగాలను స్మరించుకోవాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి ఇంటా, ప్రతి కార్యాలయం మీద జాతీయ జెండాను ఎగరవేయాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 12 నుండి 14 వరకు ప్రతి మండలం, డివిజన్లలో మరియు జిల్లా కేంద్రాల్లో తిరంగా ర్యాలీలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఆగస్టు 15వ తేదీన పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో గౌరవ ఎంఎస్ఎంఈ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ద్వారా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందనీ తెలిపారు.

**అనే నేను సోషల్ మీడియా ప్రచారం**

ప్రతి ఒక్కరూ తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారా దేశం కోసం తాము ఏం సాధించాలనుకుంటున్నాము, 2047 నాటికి మన రాష్ట్రం, దేశం ఎలా ఉండాలనే అంశాలపై అభిప్రాయాలను పంచుకోవాలని, దీనికోసం 30 సెకన్ల సెల్ఫీ వీడియోను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసి మన ఆలోచనలను సమాజానికి తెలియజేయాలని కలెక్టర్ కోరారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ జయప్రకాష్ పుట్టినరోజు వేడుకలు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సీనియర్ జర్నలిస్టు జయప్రకాష్ పుట్టిన రోజు వేడుకలు నెల్లూరులోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్ల్యూజే జిల్లా కోశాధికారి గడ్డం అనుక్ మాట్లాడుతూ జయప్రకాష్ సుదీర్ఘ కాలంగా స్థానిక పత్రికలకు, ఏపీయూడబ్ల్యూజేకు, సామ్నా ఎలక్ట్రానిక్ మీడియా ఫోటోగ్రాఫర్లకు, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు, సేవలు అందిస్తున్నారని అభినందనలు తెలియజేశారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా ముందుకు వచ్చి సహాయపడుతున్నారని ప్రశంసించారు. తొలుత జయప్రకాష్ కేకు కట్ చేశారు. జర్నలిస్టులు ఆయనకు కేకు తినిపించి, పుష్పగుచ్ఛమిచ్చి, శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ్నా జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మనోహర్ రెడ్డి, గోళ్ళ కేశవ్, జాషువా, కిషోర్, మస్తాన్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# అపఖ్యాతి తెస్తే ఎమ్మెల్యే సహించరు

## - ఎమ్మెల్యే బొజ్జల తీరు అభినందనీయం

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అనుచరులు అంటూ కొంతమంది తమదైన శైలిలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ఎమ్మెల్యే ప్రతిష్టకు భంగం కలిస్తూ వున్నారని సమాచారం. ఇలాంటి వారి చేష్టలు పసికట్టిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఇప్పటికే కొంత మందిని మందలించి ఇకపై ఇలా తనకు, పార్టీకి చెడ్డ పేరు తెస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు సమాచారం. అంతేకాకుండా అపఖ్యాతి తెస్తున్న అనుచరులకు తగు రీతిలో ఎమ్మెల్యే బుద్ధి చెప్పడమే కాకుండా భవిష్యత్‌లో ఎవ్వరైనా ఇలా ఎమ్మెల్యే పేరుతో అక్రమ వసూళ్లు చేస్తే దండన మామూలుగా ఉండదని హెచ్చరికలు జారీ చేస్తూ వున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. దీంతో నియోజక వర్గంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి అభినందనలు వెల్లువెత్తు న్నాయి. ఈ విషయంలో ఎమ్మెల్యే వ్యవహరిస్తూ వున్న తీరు ప్రశంసలు అందుకుంటోంది.

# ఢిల్లీలో కాపు, తెలగ, బలిజ సమ్మిట్‌లో పాల్గొన్న కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ఢిల్లీలో జరిగిన కాపు, తెలగ, బలిజ సమ్మిట్ (మహాసభ) జాతీయ స్థాయిలో కాపు సామాజిక వర్గాల ఐక్యతను చాటడానికి, తమ సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కుల సాధన కోసం నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక సమ్మిట్ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సాన సతీష్, మాజీ మంత్రి, భీమిలి అసెంబ్లీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్‌తో పాటు బీజేపీ నేత, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల్లో ఉన్న తమ సామాజిక వర్గాల ప్రజలను ఏక తాటిపైకి తీసుకు రావడానికి ఇటువంటి సదస్సులు చాలా దోహద పడతాయని, తమ సామజిక వర్గాల ప్రధాన డిమాండ్ల లక్ష్యాలు, తమకు అన్ని రిజర్వేషన్ల సాధనకు ఉద్యమించాలని కోలా ఆనంద్ తెలిపారు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్లు కల్పించాలనే సుదీర్ఘ డిమాండ్‌ను జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, జనాభా నిష్పత్తికి అనుగుణంగా చట్టసభల్లో, నామినేటెడ్ పదవుల్లో తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఈ సమావేశంలో నేతలు కోరారు. కాపు కార్పొరేషన్‌కు ఏటా సుమారు 3,000 కోట్లు రూపాయల నిధులు కేటాయించేలా, మహిళలకు ఎంఎస్ఎంఈ రాయితీలు అందేలా ఒత్తిడి తీసుకు రావడం. దేశ రాజధాని ఢిల్లీలో సమ్మిట్ నిర్వహించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ పెద్దలకు, జాతీయ నాయకులకు ఈ సామాజిక వర్గాల సమస్యలను, ఓటు బ్యాంకు బలాన్ని స్పష్టంగా వివరించడం జరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలోని వివిధ రాష్ట్రా ల్లో తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి ప్రాంతాల్లో స్థిరపడిన బలిజ, కాపు నేతలను, అధికారులను, వ్యాపారవేత్తలను ఒకే చోటకు చేర్చడం. కాపు, బలిజ సామాజిక వర్గానికి చెందిన గొప్ప వీరులు, రాజులైన శ్రీకృష్ణదేవరాయలు జయంతి ఉత్సవాలను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలుగా నిర్వహించాలని సమ్మిట్‌లో కోరడం జరిగిందని కోలా ఆనంద్ తెలిపారు.


# మజ్జి గౌరీ కాలనీ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పార్వతీపురం పట్టణం మజ్జి గౌరీ కాలనీలో చాలా కాలంగా వేధిస్తున్న లో-వోల్టేజ్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చొరవతో కాలనీలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గత కొంతకాలంగా మజ్జి గౌరీ కాలనీ, గణేష్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ లో-వోల్టేజ్ కారణంగా గృహోపకరణాలు సరిగా పని చేయడం లేదని స్థానికులు ఎమ్మెల్యే విజయ్ చంద్రను కలిసి విన్నవించారు. సమస్యను సీరియస్‌గా తీసుకున్న ఎమ్మెల్యే వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులతో సమావేశమై, కాలనీ ప్రజల ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో ఇకపై నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని అధికారులు తెలిపారు. కాలనీ ప్రజలు ఎమ్మెల్యే విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేవేరికి వైభవంగా "శాకంబరీ" ఉత్సవం





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పంచారామాక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన సామర్లకోట శ్రీ కుమారరామ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆలయ దేవేరి బాలా త్రిపుర సుందరి అమ్మవారికి మంగళ వారం శాకంబరీ అలంకారం ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు.

ఆలయ అధికారి బళ్ళ నీలకంఠం, ఆలయ చైర్మన్ కంటే జగదీష్ మోహన్‌ల ఆధ్వర్యంలో అర్చకులు రాంబాబు శర్మ, వెంకన్న శర్మ సత్యనారాయణమూర్తి వినయ్ శర్మ, సోమేశ్వర శర్మ రాజగోపాల శర్మ తదితర పండితులు బాల త్రిపుర సుందరీ సమేత భీమేశ్వర స్వామికి విశేష పూజలు అభిషేకాలు చేశారు. అనంతరం ఆమ్మవారిని ఆషాడ వేడుకల్లో భాగంగా పలు రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో శాకంబరీ మాతగా అలంకరించి ఉత్సవాలను నిర్వహించారు. 2500 కిలోల వివిధ రకాల కాయకూరలు, పండ్లు, ఆకుకూరలు, వేప మండలు, మామిడి తోరణాలతో ఆలయ ప్రాంగణం అలంకరించగా ఆలయ మండపాలన్నీ ప్రకృతి మయంగా మారింది. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉపాలయాల్లోని సరస్వతి దేవి, మహిషాసుర మర్దిని అమ్మ వారిని శాకంబరిలుగా అలంకరించారు. కరువు, కాటకాలు, వ్యాధుల ముప్పు నుంచి రక్షించి కాపాడాలని శక్తి దేవతలను ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో శాకంబరీ దేవిగా అలంకరించి చీర - సారే సమర్పించడం జరుగుతుందని పండితులు వేమూరి సోమేశ్వర శర్మ పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం ఆలయంలో భక్తులకు ప్రత్యేక అన్న ప్రసాదాలను అందజేశారు. ఈ పూజల్లో ఆలయ ధర్మకర్తలు, పండితులు, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నాడు యువతకు ద్రోహం.. నేడు ఉద్యోగాల జాతర

## - తుడా ఛైర్మన్ డా.డాలర్స్ దివాకర్ రెడ్డి




**తిరుపతి, (రాజధాని వార్తలు):** తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం (2019-2024) యువతను మోసం చేస్తూ, ఉపాధి కల్పనలో పూర్తిగా విఫలమైతే..నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా విప్లవాత్మక అడుగులు వేస్తోందన్నారు. అధికా రంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే విద్యా, వైద్యం, ఉపాధి, మరియు సంక్షేమ రంగాల్లో ఎన్నో సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. గత ఐదేళ్లుగా నిరుద్యోగులను మోసం చేసిన ప్రతిపక్ష నాయకులు, నేడు మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు తెలిపారు. ఏప్రిల్ 20, 2025న నోటిఫికేషన్ ద్వారా 16,000 కు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టి, రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షలకు పైగా దరఖాస్తులు రాగా, 3 లక్షల మందికి పైగా అభ్యర్థులు పరీక్ష రాసినట్టు తెలిపారు. ఈ ఏడాదే మళ్లీ ఇంకో డీఎస్సీ ఉంటుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టమైన హామీ ఇచ్చినట్టు తెలిపారు. గతంలో బడుల బయట గంజాయి అమ్మకాలు జరిగే దుస్థితి నుంచి, నేడు విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించే దిశగా అడుగులు పడ్డాయన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 67,0000 మందికి పైగా విద్యార్థులకు రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ,దీని కోసం కూటమి ప్రభుత్వం మొత్తం రూ. 8000కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ స్కూల్ కిట్స్ విద్యార్థులకు నాణ్యమైన బ్యాగ్, బూట్లు, యూనిఫాం, మరియు పుస్తకాలు పంపిణీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారం, నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. విద్యార్థులను సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు డిజిటల్ క్లాస్ రూమ్స్‌ను ఏర్పాటు చేశారు అని గుర్తు చేశారు. ఎన్టీఆర్ భరోసా వృద్ధులు, వితంతువులు మరియు ఇతర లబ్ధిదారుల పింఛన్లను రూ. 3000 నుంచి రూ.4000 లకు పెంచారని, దీని ద్వారా 60 లక్షల మందికి పైగా ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని, పథకానికి ఏకంగా రూ. 32000 పైగా కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, మరియు పంట నష్టానికి బీమా కల్పిస్తూ, అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఎన్డీయే ప్రభుత్వం రూ. 20,000 వార్షిక ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలియచేశారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం దాటిపోయిన కంపెనీల స్థానంలో, నేడు యువతకు ఉద్యోగాలు ఇచ్చేందుకు జాతీయ,అంతర్జాతీయ సంస్థలు క్యూ కడుతున్నాయన్నారు. సుమారు 9 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, వాటిలో సీమకు ఎల్జీ, రాయల్ ఎన్ ఫీల్డ్, హీరో, కోస్తాంధ్రకు గూగుల్, బీపీసీఎల్, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, రిలయన్స్, వంటి సంస్థలు వచ్చాయన్నారు. గత ఐదేళ్ల విధ్వంసక పాలనలో నిలిచిపోయిన అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం మళ్లీ ఊపిరి పోసి, రాష్ట్ర భవిష్యత్తును మార్చే ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేయాలని చూసినా, నేడు అది మళ్లీ సగర్వంగా నిలబడింది అని తెలిపారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ 2029 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారని, తద్వారా రాష్ట్రంలో రైతులకు సాగు నీరు, ప్రజలకు తాగు నీటి కొరత శాశ్వతంగా తీరనుంది.ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే ప్రతిష్టాత్మక అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘనంగా ప్రారంభించారాని, చారిత్రక కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొని రాష్ట్ర ప్రగతికి తమ నిబద్ధతను చాటారు. సుమారు రూ. 5,640 కోట్లకు పైగా వ్యయంతో నిర్మితమైన ఈ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్ర ఒక ప్రధాన ఆర్థిక మరియు పారిశ్రామిక కేంద్రంగా మారబోతోందని, ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సుమారు 6 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. గత ఐదేళ్ల పాలనలో యువతకు ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వకుండా, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ప్రతిపక్ష నేతలకు ఇప్పుడు ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదు అని తెలిపారు. చిన్న చిన్న పొరపాట్లను బూతద్దంలో చూపిస్తూ,కోర్టుల ద్వారా అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని, వైఎస్సార్సీపీ నేతలకు ఏమాత్రం చిత్తశుద్ధి, ధైర్యం ఉన్నా, ఆ పార్టీకి మిగిలిన 11 మంది ఎమ్మెల్యేలు వెంటనే తమ పదవులకు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల బరిలో నిలవాలని సవాల్ చేశారు. ప్రజలు ఎవరి వైపు ఉన్నారో అప్పుడు స్పష్టమవుతుంది. రాష్ట్ర ప్రజలు, యువత అంతా డెవలప్మెంట్ వైపే ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి అన్నా అనిత, తెదేపా తిరుపతి పార్లమెంట్ సభ్యులు సురేంద్ర నాయుడు, విజయకుమార్, పుష్పవతి, రేవతి, చెంగయ్య యాదవ్, రూపేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితులపై రైతులకు అవగాహన

## - పంటల సాగు, యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తల సూచనలు




**దొరవారిసత్రం, (రాజధాని వార్తలు):** సూళ్లూరుపేట వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాల్లో మంగళవారం ఎల్‌నినో కంబాట్ టీం పర్యటించింది. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతికి చెందిన ప్రధాన శాస్త్రవేత్త డి.టి. మురళీకృష్ణ, ప్రధాన శాస్త్రవేత్త డీకే పుల్లం రాజు, పొదలకూరు వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త శ్రీమతి ఎస్.కె. హసీనా భానుతో పాటు మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. దొరవారిసత్రం మండలంలోని శ్రీధనమల్లి, ముచ్చలగుంట గ్రామాల్లో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతుల పొలాలను పరిశీలించి పంటల పరిస్థితిని అంచనా వేశారు. రాబోయే రోజుల్లో ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు అనుసరించాల్సిన పంటల సరళి, పంట మార్పిడి, తగిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం పొలాల్లో ఉన్న వరి పంట పూత దశ నుంచి కోత దశ వరకు ఉందని అధికారులు తెలిపారు. ఈ దశలో కంకి నల్లి నివారణకు స్పైరోమెసిఫెన్ ఒక మిల్లీలీటరు, ప్రోపికోనజోల్ ఒక మిల్లీలీటరు చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అలాగే పొలాల్లో పొటాష్ ఎరువును వేయలేని పరిస్థితుల్లో 13:0:45ను 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. రాబోయే రోజుల్లో ఎల్‌నినో తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో పంటలను సాగు చేయాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, పంట మార్పిడి, సమర్థవంతమైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.

# శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ 102 వాహనం ప్రారంభం

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎం సుబ్బయ్య



**శ్రీకాళహస్తి టౌన్, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల (గవర్నమెంట్ హాస్పిటల్)లో కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన తల్లికి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక వాహనాన్ని మంగళవారం అందుబాటులోకి తీసుకు వచ్చారు. స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు మాసారపు సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు కార్యకర్తలు హాస్పిటల్ సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బందితో కలిసి ఈ వాహనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు, హాస్పిటల్ సిబ్బంది మాట్లాడుతూ ప్రసవం అనంతరం తల్లులను, నవజాత శిశువులను సురక్షితంగా, ఉచితంగా వారి స్వగ్రామాలకు చేర్చడానికి ఈ తల్లికి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గర్భిణులు, బాలింతల ఆరోగ్యం మరియు సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, నియోజకవర్గంలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఈ ఉచిత రవాణా సేవలను, అలాగే ఇతర వైద్య సౌకర్యాలను పేద ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ మెంబర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్" ప్రారంభించిన ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్‌లు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్" సేవలను మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ప్రారంభించింది. దీనిలో భాగంగా సామర్లకోట-పెద్దాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆసుపత్రిలో సురక్షితంగా ప్రసవం అనంతరం ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ ఇంటికి చేరుకునేలా రాష్ట్ర ప్రభుత్వం "తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్" సేవలను అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయ మన్నారు. ప్రసవం అనంతరం తల్లి, బిడ్డను సురక్షితంగా ఇంటి వద్దకు చేర్చడంతో పాటు వారికి అవసరమైన కిట్‌ను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. అలాగే ప్రసవం అనంతరం తల్లులు, చిన్నారులను ఆసుపత్రి నుంచి ఇంటికి తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడే పరిస్థితులకు ఈ సేవలు పరిష్కారం చూపుతాయని వారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం

## - ఐఎన్‌టియుసి(ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు పూల చంద్రశేఖర్




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర, జిల్లా స్థాయిలో భావ సారూప్యత కలిగిన కార్మిక సంఘాలైన సిఐటియు, ఏఐటియుసి, వైఎస్సార్సీపి ట్రేడ్ యూనియన్లతో కలసి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి పరిశ్రమల్లో కార్మికులు ఎదుర్కొంటున్న శ్రమ దోపిడీని నివారించేందుకు పోరాడుతామని ఐ ఎన్ టి యు సి (ఫెడరేషన్)కు కొత్తగా ఎన్నికైన రాష్ట్ర కొత్త అధ్యక్షులు పూల చంద్రశేఖర్ అన్నారు. నెల్లూరులోని ప్రెస్ క్లబ్లో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను నెల క్రితం ఈ సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికయ్యానని తెలిపారు జిల్లాలోని పరిశ్రమలు కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆం దోళన వ్యక్తం చేశారు. గత కలెక్టర్కు తాము పరిశ్రమంలోని కార్మి కుల శ్రమ దోపిడీపై, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యాన్ని ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలపై వివరించామన్నారు. తగు చర్యలు లేవన్నారు. కార్మికులకు కనీస వేతనం 26000 చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలకు బదులుగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేసే వరకు పోరాడుతామన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం పూనుకున్నదని, ఇది దుర్మార్గమైన చర్యని, ఆ ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటంలో ఆర్టీసీ కార్మికులకు తమ సంఘం అండగా ఉండి సంఘీభావం తెలుపుతోందన్నారు. ప్రైవేటు కార్మికుల సమస్యలను కార్మిక శాఖ పట్టించుకోవడం లేదని విమర్శించారు. శ్రీ సిటీ, నాయుడుపేట- మేనకూరు పారిశ్రామిక ప్రాంతాలు, కొత్తగా అభివృద్ధి చెందుతున్న గ్రీన్ సిటీతో పాటు రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక ప్రాంతాలను సందర్శించి కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం చంద్రశేఖర్‌కు ఆ సంఘ నాయకులు శాలువా కప్పి అభినందించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసులు రెడ్డి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మి నాయుడు, ఆ యూనియన్ మహిళా జిల్లా అధ్య క్షురాలు రమ, వైఎస్ఆర్టియుసి కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండల రాజేష్ కుమార్, జిల్లా కార్యదర్శి పి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
# 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# Mana Sabha - Jana Sabhaµ (Our Assembly - Peopleµs Assembly)

## - Independence Day celebrations with the public at the Amaravati Assembly - Assembly to be open for visits by the common public for four days annually from now on - Invitation extended to the common public to attend August 15 and January 26 celebrations Call for the public and students to visit during the evenings of August 14 and 15 - State Legislative Assembly Speaker Chintakayala Ayyanna Patrudu

Amaravati, August 12: Marking a unique milestone in the history of the State Legislative Assembly, the Amaravati Assembly premises are being readied to host Independence Day celebrations as a festival for the people. Assembly Speaker Chintakayala Ayyanna Patrudu has taken a significant decision to involve the common public and students, moving beyond the usual practice of limiting events to decorative lighting and flag-hoisting by officials. Inspired by the slogan Mana Sabha - Jana Sabhaµµ (Our Assembly --Peopleµs Assembly)- often voiced by former Chief Minister Nandamuri Taraka Rama Rao-he announced that the Assembly gates would be opened to the public. Speaking at a press conference held at his office within the AP Assembly complex on Wednesday, he clarified that the public, public representatives, and school students could visit with their families during the evenings of August 14 and 15 to view the Assemblyµs illuminations. Special police band performances and cultural programs reflecting the sacrifices made during the freedom struggle have also been organized for these evenings....are making arrangements. He stated that students are being specially invited so that both the current generation and future generations can learn



about the history of the countryµs freedom struggle and its greatnessÑ depending on feasibility, they will also be permitted to visit the Assemblyµs main hall. He mentioned that, as part of the Independence Day celebra tions and Assembly visits, permission has been granted to set up a limited number of food courts on a paid basis. However, he noted that certain restrictions would be imposed regarding activities like recording social media reels on phones within the premises, citing security reasons.

Assembly Speaker Ayyanna Patrudu informed the media that a meeting would be held on the morning of the 14th with the Chief Secretary, other secretaries, the DGP, and senior police officials to discuss measures for ensuring the smooth and peaceful conduct of the Assembly sessions, which begin on the 17th of this month.

Why pay salaries to those who donµt attend the Assembly? The Centre should enact a law on this: Speakerµs view.

Assembly Speaker Ch. Ayyanna Patrudu expressed dissatisfaction with the attitude of public representatives who fail to attend Assembly sessions. He questioned how MLAs-whose primary duty is to discuss public issues-could demand salaries and allowances without attending the House, pointing out that an ordinary employee would not be paid by their organization or company if they failed to report for duty. He stated that the previous practice-where members would skip the House proceedings but show up days later just to sign the register-was being put to an end, and a digital face recognition attendanceµµ system was being implemented during his tenure. He clarified that attendance would be recorded only if members sat in their designated seats. He mentioned that a report regarding MLAs who failed to attend the House sessions had already been submitted to the Central Government, and they were awaiting instructions on the matter. Ayyanna Patrudu revealed that he had proposed-at Speakersµ conferences held in Barbados and Goa-that the Central Government enact a special law regarding this issue.

Responding to the issue of granting Leader of the Oppositionµµ status to YCP chief and former CM Jagan Mohan Reddy, he stated that, according to the rules, such status cannot be granted without the requisite numerical strength in the HouseÑ he questioned under which rule it could possibly be awarded otherwise. The Speaker noted that it was not feasible to allocate time to a leader lacking Opposition status on par with the Chief Minister, adding that every member of the legislature receives an equal opportunity to speak. Speaking at a press conference, Assembly Secretary-General Prasanna Kumar Suryadevara announced that the State Legislative Assembly-often referred to as the Temple of Democracy - would be open for public visits on the 14th and 15th of this month from 6:00 PM to 9:00 PM, in observance of the 80th Independence Day celebrations. He urged everyone, especially students and the general public, to make the most of this opportunity. He mentioned that measures would be taken to allow entry into the Assembly meeting hall without mobile phones, depending on the number of visitors. The Secretary-General noted that while students from nearby areas would arrive in their respective educational institution buses, discussions were underway with RTC officials to arrange special RTC buses for the convenience of other visitors.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan